అ మ్మ కము
కండ్యూట్ పైపులు ఇంపీరియల్ హెవీ గేజ 5/8", 3/4" 1" ఇంగ్లీషు ఫిటింగులలో, అన్ని యింగ్లీషు రకం, ఎలెక్ట్రికల్ వైరింగ్, పరికరములు, ఇనాసులేటింగు మెటీరియల్సు, బ్లాక్ టేపులు, చామ లైట్ వార్నిషు స్టాకులవద్ద అమ్మబడును. వివరములకు
మోడి & మోడి,
పో బా నెం 293, మద్రాసు

ఆంధ్రపత్రిక

31734

Calcutta Insurance Ltd
(H O Calcutta) (Estd 1923)
59, Thambu Chetty Street,
MADRAS I.
Invites Applications from Influential persons for appointment as SPECIAL AGENTS on attractive terms in every District

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 334 SATURDAY 12th MARCH 1949 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

"భద్రతామండలిలక్ష్యాన్ని త్రికరణశుద్ధిగా నెరవేర్చాలనే మాతాపత్రయం"

డచ్ ప్రతినిధిప్రకటన

రిపబ్లికన్ ప్రభుత్వ పునరుద్ధరణవల్ల పరిస్థితి విషమిస్తుందని వాదన

హాలెండ్ విధానంపై డాక్టర్ పలాక్ తీవ్రవిమర్శ

లేక్‌సక్సెస్, మార్చి 10 ఇండోనీషియా రిపబ్లిక్ నాయకులకు పూర్వాధికారములన్నీ కట్టిబెట్టి జోగ్జకర్తాకు మరలి రానివ్వడం వినాశానికే దారితీస్తుందితప్ప దానివల్ల ఇంకో ప్రయోజన మేమీ ఉండదని హాలెండు భద్రతామండలిలో నేడు తన మనోభావాలను విస్పష్టం చేసింది.

నెదర్లాండ్సు ప్రతినిధి డా॥ వాన్‌రాయెన్ నేడు మండలి సమావేశంలో ఈ క్రిందివిధంగా ఉపన్యసించెను: "నెదర్లాండ్సు ప్రభుత్వమునకు భద్రతామండలికీ అభిప్రాయ భేదములు ఈమన్మాత్రమైనా లేని అంశములు మూడు ఉన్నవి.

ఒకటి, నిర్బంధితులైన రిపబ్లికన్ నాయకులందరకు షరతులుగా స్వాతంత్ర్యం ఇవ్వడం కొండు, ఇండోనీషియాలో ఎవరితో పనిచేతే వారితో ఉత్తర ప్రత్యుత్తరములు నడుపుకొనుటకు రాకపోకలు జరుపుటను రిపబ్లికన్ ప్రభుత్వమునకు పూర్వ్యములు కల్పించుట మూడు, రిపబ్లిక్ ప్రభుత్వంతో రాయబారములు జరుపుట

జోగ్జకర్తాలో రిపబ్లికన్ ప్రభుత్వమును పునఃప్రతిష్ఠ చేయవలెనన్న సిఫార్సు ఒక్కదాని మీదనే భద్రతామండలికీ మీకూ ప్రధానంగా అభిప్రాయభేదం ఏర్పడింది.

ప్రస్తుత సన్నివేశంలో రిపబ్లిక్ ప్రభుత్వమును జోగ్జకర్తాలో సర్వాధికారములతోను పునఃప్రతిష్ఠచేసినట్లయితే రిపబ్లికకు విజయచిహ్నంగా ప్రజలు దానిని పరిగణించగలరు. అంతేగాక ఇండోనీషియా అంతటా డచ్చివారి పరిపాలనకు డచ్చి సైన్యములకు స్వాగతమిచ్చిన ప్రజలపై రిపబ్లిక్ ప్రభుత్వం ప్రతీకారచర్యలను ప్రారంభించగలదు, ఈ విధంగా పాతికథ అంతా తిరిగి మొదలవుతుంది ఏ హింసాకాండను నివారించుటకై నెదర్లాండ్సు ప్రభుత్వం సైనిక చర్యలను ఉపక్రమించవలసి వచ్చిందో ఆ హింసా కాండనే పునరావృత్తము కానివ్వడంలో అర్థం ఏమిటి? ఐక్యరాజ్య సమితి పరిశీలకులు మధ్యవర్తులు ప్రతీకారచర్యలకు అరికట్ట గలడనుకోవడం వట్టి భ్రాంతి.

జోగ్జకర్తాలో ఇండోనీషియా రిపబ్లిక్ ప్రభుత్వమును పునః ప్రతిష్ఠ చేయ

2 వ పేజీ చూడుడు

అకాబా సింధుశాఖవద్ద యూదు సేనల చేరిక

ట్రాన్స్‌జోర్డాన్ దిశగా పురోగమనం

పరిస్థితి తెలుసుకొనుటకు సమితి పరిశీలకుల ప్రయాణం

లండన్, మార్చి 10 ట్రాన్సు జోర్డాన్ రాజధానియైన, అమాన్‌లోని బ్రిటిష్ మంత్రి, సర్ ఎలెక్సు కిర్కుబ్రైడ్, 'యూదు సైన్యములు అకాబావైపు పురోగమించి వచ్చుచున్నవి,' అని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయమునకు వార్త నంపియున్నాడు.

ఈ విషయమై దెట్టి విమర్శనమూ జేయుటకు, ప్రభుత్వ ప్రతినిధి నిరాకరించియున్నాడు

ఐక్యరాజ్య సమితి నుండి వివరములు రావలసియున్నవి అని మాత్రము తెల్పుచున్నాడు ఈ విషయమై బ్రిటిష్ ప్రభుత్వము ఐక్యరాజ్యసమితితో సంప్రదింపులు ఒరపుచున్నదని ఇన్పటి అధికార వర్గములవారు నమ్ముచున్నారు

బ్రిటన్ అమెరికా ప్రతినిధుల సంప్రతింపులు.

వాషింగ్‌టన్, మార్చి 10. బ్రిటిష్ బ్రిటిష్ రాయబార వర్గమునకునూ అమెరికా ప్రభుత్వ ప్రతినిధులకునూ యూదు సైన్యముల పురోగమనమును గూర్చి సంప్రదింపులు జరుగుచున్నవి

'యూదు సైన్యములు ట్రాన్సుజోర్డాన్ పరిహద్దులు దాటిన మనుటగాని, (అరబ్ అబ్దుల్లారాజు ప్రాంతములోనికి పోచ్చుకొని పోయిన మనుటగాని, అబద్ధమని యూదు ప్రభుత్వం ప్రకటించినది.

అకాబాకు సమితి పరిశీలకుని ప్రయాణం

రోడ్సు, మార్చి 10 అకాబా సింధుశాఖలోని ఈ కల్లోలమును స్వయముగా పరిశీలించుటకుగాను, ఐక్యరాజ్యసమితి రాయబారి యొకరు, టెల్‌అవీవ్ నుండి బయలుదేరుచున్నారు.

యుద్ధవిరామమునుపర్యవేక్షించుచూ టెల్‌అవీవ్‌లోనున్న ఐక్యరాజ్యసమితి తాలూకు తాత్కాలిక మధ్యవర్తి డా॥ రాల్ఫ్ బంచ్, డాక్టర్ పాల్‌బాను తన ప్రతినిధిగా పంపుచున్నాడు ఆ ప్రాంతమందలి ఐక్యరాజ్యసమితి పరిశీలకులసంఖ్యను

(2 వ పేజీ చూడుడు)



మధ్యధర ప్రాంతరక్షణ ఏర్పాట్లపై బ్రిటన్‌లోని టర్కీ రాయబారితో విదేశాంగమంత్రి బెవిన్ చర్చలు

లండన్, మార్చి 10: బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఎర్నెస్టు బెవిన్ నేడు లండన్‌లో టర్కిష్ రాయబారి సివాట్ అసీకతో మధ్యధరా ప్రాంతీయ రక్షణ ఏర్పాట్లుగూర్చి చర్చించెనని తెలియుచున్నది.

నేటి సమావేశంలో ఉభయులకు ఈ క్రింది విషయములపై చర్చ జరిగి ఉండునని అభిజ్ఞులు ఊహించుచున్నారు

అంకారాలో రష్యా చేయుచున్న ఎత్తులు' మధ్యధరా ప్రాంతీయ రక్షణ ఒడంబడికలో పాల్గొనుట టర్కీకి అభిమతమేనా?

అమెరికా బ్రిటన్ ఫ్రాన్సులు అట్లాంటిక్ ఒడంబడికపై సంతకములు పెట్టే సమయంలో, టర్కీ, గ్రీసు, ఇరాన్లను గురించి సంయుక్తంగా ఒక ప్రకటన చేయుట.

టర్కీ గ్రీసులకు అమెరికా చాలకాలబట్టి ఆర్థికంగా సహాయం చేయుచున్నది అట్లాంటిక్ ఒడంబడికపై సంతకం చేసేటప్పుడు, టర్కీ గ్రీసు ఇరాన్లయెడ తమ విధానమును నిర్వచించుచూ ఒకసంయుక్త ప్రకటనకూడా చేసినచో బాగుండును. పాశ్చాత్యరాజ్యములు కొంత కాలంగా ఆలోచించుచున్నవి.

యూరోపీయ కాన్సిలు నిర్మాణం నిమిత్తమై లండన్‌లో జరుగనున్న చర్చలకు టర్కీ ఆహ్వానింపబడలేదు తమ దేశమును ఈచనూ చేసమునకు ఏకారణముల వలన ఆహ్వానించలేదో కూడా బెవిన్ టర్కీ రాయబారికి వివరించి ఉండును. రష్యా దించిన ఇనుపతెరయూలంగా యూరోప్ ఇకివరకే రెండుముక్కలుగా చీలిపోయిందని, యూరోపియ కాన్సిలు నిర్మాణానికి వచ్చిన యూరోపియ రాజ్యములకు మాత్రమే ఆహ్వానించుట, ఇదివరకే విభక్తమైన యూరోప్‌ను పునర్విభజించు నుద్దేశ్యముతో చేసినపని కాదని తాను ఆశించుచున్నాననీ, టర్కీ రాయబారి రాయిటర్ విలేఖరితో ముచ్చటించుచూ అనెను.

యూరోపీయ కాన్సిలు నిర్మాణం నిమిత్తమై చర్చించుటకు లండన్ రాజధాని బ్రిటన్ సోమవారంనాడు నార్వే డెన్మార్క్, స్వీడెన్, ఇటలీ, ఇంగ్లండులకు ఆహ్వానములు పంపియున్నారు. అందుమీద టర్కిష్ ప్రభుత్వము లండన్‌లోని తన రాయబారి ద్వారా బ్రిటిష్ ప్రభుత్వమును సంజాయిషీ కోరిందని తెలియుచున్నది

ఢాక్కా, మార్చి 10 తూర్పు బెంగాలు రైల్వేలైనులోని ఉపశాఖ లైన, అంకోట-టంగీ గాడిమీద, 2 బోట్లపట్టాలు తొలగింపబడినవి వెంటనే బంధోబస్తులు తీసుకొనబడినవి

త్రివేణిలో శ్రీమతి సరోజనీ అస్థినిమజ్జనము

అలహాబాదు, మార్చి 11 — శ్రీమతి సరోజినీనాయుడు అస్థికలను నేటి ఉదయము 10 గంటలకు వేదోక్తవిధిని పవిత్ర గంగ యమునా సరస్వతీ సంగమ స్థానములో నిమజ్జనగావించిరి. పవిత్ర గంగానదీ తరంగములలో శ్రీమతి సరోజనీదేవి అవశేషములు కొట్టుకొని పోవుచుండుటను 50 వేలపైగా ప్రజలు వీక్షించిరి

సికింద్రాబాదు స్టేషనందు, శ్రీమతి సరోజనీనాయుడు దైహికావశేషము కారుపైనుంచి ఊరేగింపును ప్రారంభించుట. కారుపై మేజర్ నాయుడు, (శ్రీమతి సరోజనీదేవి భర్త,) మేజర్ జనరల్ చౌదరి ఉన్నారు.

సంగంలో సరోజనీదేవి చితాభస్మ నిమజ్జనం

హైదరాబాద్ మార్చి 11 నేటి ఉదయం హైదరాబాదుకు దాదాపు 10 మైళ్ళ దూరంలో గిలతూపా, మూసీ నదుల సంగమంలో శ్రీమతి సరోజనీనాయుడుగారి చితాభస్మము ఆమె పుత్రుడగు డా॥ జయసూర్యగారు నిమజ్జనం చేసిరి. హైదరాబాద్ మిలిటరీ గవర్నరుచౌధరీ, ప్రభుత్వసభ్యులు, అనేకమంది అధికారులు అనధికారులు సంగంవద్దకు వచ్చిరి "ఉజ్వలమైనఅధ్యాయం నేటితో ముగిసినది" అని డా॥ జయసూర్య దుఃఖభారంతో అనగానే అక్కడనున్న వారందరూ జోట జోట కన్నీరొడ్చిరి

శ్రీమతి సరోజనీనాయుడుగారి భర్తగారను మేజర్ నాయుడుగారు మౌనంతో విచారంగా నుండిరి

చితాభస్మ నిజ్జనం ఉదయం 8 గం. 50 నిలకు జరిగెను.

బాపట్ల-అప్పికట్ల మధ్య రైలు మార్గాన్ని విధ్వంసంచేయ ప్రయత్నం

కాపలావారి జాగ్రత్తవల్ల గురువారంరాత్రి కలకత్తా మెయిలుకు ప్రమాదంతప్పింది

విజయవాడ, మార్చి 11 బాపట్ల, అప్పికట్ల రైల్వేస్టేషన్ల మధ్య రైల్వే లైను మీద రెండు ఫిష్‌ప్లేట్లు తొలగింపబడినవనీ, దీనిని పసికాలంలో లైనుమీద కాపలా ఉన్నవారు కనుగొనటవలన కలకత్తా మెయిల్‌కు అపాయం తప్పిపోయినదనీ వార్తలు వచ్చినవి. దీనివలన కలకత్తా మెయిలు విజయవాడకు నేడు 4 గంటలు ఆలస్యంగా వచ్చినది.

మెయిలు తిరిగి బాపట్ల తీసుకొని పోబడి రైలు మరమ్మతు అగునంతవరకు అక్కడనే ఉంచబడెను బాపట్లనుండి మెయిలుకంటె ఒక గంట ముందుగా బయలుదేరిన గూడ్సు బండి క్షేమంగా వెళ్ళిపోయినదని తెలియుచున్నది ఈ సందర్భంలో యింత రకు అరెస్టు లేమీ జరుగలేదు

రైల్లకు మిలిటరీ సహాయం

మదరాసు, మార్చి 11. దక్షిణ రైల్వేలో కార్మిక పరిస్థితులు మామూలుగానున్నవి రైళ్లన్నీ సకాలమునందు నడుస్తున్నవి అనేకమంది కార్మికులు కమ్యూనిస్టు వర్గానికి చెందిన యూనియనునుండి విడిపోయి మామూలు రాయబార పద్ధతికి తమ యిక్కట్టు తొలగించుకొనదలచినిమని తెల్పుచున్నారు రైళ్లు భద్రంగా యథాప్రకారం నడువగలవని ప్రజలకు హామీ యివ్వవచ్చును. రైల్వే అధికారులు మదరాసు ప్రభుత్వంవారితో సంప్రదించి అవసరం వచ్చినప్పుడు రైళ్ళలో స్టాయుధ పోలీసులకు సహాయంగా పంపుటకు ఏర్పాటు చేసిరి అపుడే కొన్ని రైళ్లలో అవసరం కాకపోయినా, కొందరు కాపలా పోలీసులను పంపుచున్నారు సాయుధ పోలీసులు గల స్పెషలు రైళ్లు సిద్ధంగా నున్నవి. ముఖ్యమయిన స్థలాన్నింట కాపలా యున్నది. అని అధికారులు ప్రకటిస్తున్నారు

ఇతరప్రాంతాలో

లక్నో, మార్చి 10 కడచిన రాత్రి నుండియూ, తూర్పు ఇండియా రైల్వే లైనుమీద లక్నో-కాన్పూరులకు మధ్య కొన్ని అరాచకచర్యలు ప్రారంభమై వి. అచ్చటచ్చట పట్టాల మధ్య మేకులుపాతుచున్నారు. మగర్‌వారా స్టేషన్ ప్రాంతమున ఒకచోట ఒకపట్టా మొత్తముగా యెత్తివేయబడినది పోలీసు గస్తీలు బలపరచుటకు చేయబడినవి.

కలకత్తా, మార్చి 10 పశ్చిమ బెంగాలు ప్రభుత్వము ఈదినము విధముగా ప్రకటించుచున్నది. చిల్లర చిల్లరగా అచ్చటచ్చట కొన్ని అరాచక చర్యలకు ప్రయత్నములు జరిగినవి. అచ్చటచ్చట సోదాలుజరిగి పోలీసువారు కొన్ని ఆసిడ్ బుడ్లు వగైరా మారణాయుధములనూ, కమ్యూనిస్టు వాఙ్మయమునూ పట్టుకొనిరి. మొత్తము మీద అంతటా ప్రశాంతముగా నేయున్నది

"జమీందారీలరద్దుబిల్లుకు గవర్నర్ జనరల్ ఆమోదం లభిస్తుంది"

రాష్ట్రశాసనసభలో ప్రశ్నలకు రెవిన్యూమంత్రి సమాధానం: జాప్యానికి కారణాల వివరణ

చెన్నపట్నం, మార్చి 11 బేగం అమీరుద్దీన్‌గారి ప్రశ్నకు సమాధానముగా రెవెన్యూమంత్రి హోలహర్వి సీతారామరెడ్డిగారు: జమీందారీల రద్దువల్ల జమీందారులకు దాదాపు 12 కోట్లున్నూ, ఈనాందార్లకు 5.15 కోట్లున్నూ పరిహారముగా ఇవ్వవలసి ఉండునని నియు, అది ఏ రూపముగా ఇవ్వవలసినదీ ఇంకనూ నిశ్చయం కాలేదనియు, 4 వ క్లాజుప్రకారం పరిహారం ఇవ్వబడుననియు తెలిపెను.

శ్రీ ముత్తయ్యచెట్టి ఈ బడ్జెటులో ఎట్టి ఏర్పాటు బిల్లు అమలు సందర్భమున చేయనందున ప్రభుత్వమువ కీవిషయము అంతగా పట్టలేదని చెప్పవచ్చునా?

స: నేను నాపన్న కీర్తనంతనూ విని యోగించి అట్టి అభిప్రాయమును ఖండించుచున్నాను

శ్రీ ముత్తయ్యచెట్టి బిల్లు ఎప్పుడు అమలు అగునో, సర్వే ఎప్పుడు ముగియునో మంత్రిగారు అంత శీఘ్రముగా ఉన్నారు గాబట్టి చెప్పగలరా?

స 40 వ క్లాజు ప్రకారం వ్యవహారం జరుగునని చెప్పుటకన్న మించి నేను చెప్పదలచుకోలేదు

శ్రీ ముత్తయ్యచెట్టియూరు అయితే పూర్వపు రెవిన్యూమంత్రి చెప్పిన ప్రకారం ఈబిల్లును ఈప్రభుత్వం అమలు చెయ్యదలచుకోలేదని అనవచ్చునా?

స పూర్వపు రెవిన్యూ మంత్రిగారు చెప్పిన ప్రకారమే వ్యవహారము నడవగలదు.

ప్ర చెన్నపురి అవి మరమ్మతులేక పాడుపడి రైతులు నానావస్థలు పడుచున్నారనియు, ఈబిల్లు అమలునకు ఎంతో

(2వ పేజీ చూడుడు)

"కమ్యూనిస్టు ఏజెంట్లను ఒక కంట కనిపెడుతూ ఉండండి"

దూరప్రాచ్య ప్రభుత్వాలకు బ్రిటన్ హెచ్చరిక

లండను, మార్చి 10: కమ్యూనిస్టు ఏజెంట్లను జాగ్రత్తగా కనిపెడుతూ ఉండవలసినదని దూరప్రాచ్య ప్రభుత్వములకు బ్రిటన్ హెచ్చరిక పంపినట్లు గతరాత్రి ఇక్కడ తెలిసినది.

ఇండియా, పాకిస్థాన్, సింహళం, మలయాదేశాలు తమ సరిహద్దులవద్దకమ్యూనిస్టులెవ్వరూ జొరబడకుండా నిత్యమూ అప్రమత్తత వహించవలెనని బ్రిటన్ హెచ్చరించినట్లు, ఈ దేశాల ప్రభుత్వాలతో కమ్యూనిస్టు నిరోధకచర్యలనుగూర్చి బ్రిటిష్ మంత్రులు, అధికారులు తూర్పు కామన్వెల్తు రాజధానులకువచ్చి నప్పుడు చర్చలు జరిపెదరని నేను డెయిలీ టెలిగ్రాఫ్ విలేఖరి వ్రాయుచున్నాడు

Telegram "Santha" Factory "Trichy"
"GENUINE RANGOON DIAMONDS"
ఒరిజినల్ శాంతావజ్రములు (రిజిస్టర్డు)

రాయల్ స్టోరు వజ్రములు (రిజిస్టర్డు)
వి. పి. పి. ఆర్డర్లు వెంటనే గమనించి పంపబడును.
ప్రొప్రయిటరు:
వి. పి. నరసిమ్మలునాయుడు, మరాబు అంగడి,
పెద్దబజారు — తిరుచినాపల్లి.



గంటల పంచాంగం

సర్వధారి సం॥ఫాల్గున శు॥ ద్వాదశి
1949 సం॥ మార్చి 12 శనివారం
శు॥ ద్వాదశి ప 11-16 ఆర్రే రా 11-49
వర్జ్యం ప 1-43 ల 3-10 కు.
శు॥త్రయో॥ మార్చి 13 ఆదివారం
ఆ॥త్రయో॥ ప 7-55 చవర్తి రా 4-15 మఖ
రా 9-3 వర్జ్యం ప 10-26 ల 11-51 కు

ఆంధ్రపత్రిక
సర్వధారి సం॥ఫాల్గున శు॥ ద్వాదశి
శనివారం

రైల్వే కార్మికుల ప్రశంసనీయమైన ప్రవర్తన

భారత దేశమున మొదటి నుండియు కమ్యూనిస్టు పక్షమునకు కార్మిక వర్గములందే అధిక ప్రాబల్యము ఉంటూవచ్చెను. పాటకజన నియంతృత్వ స్థాపన కార్మికవర్గ విప్లవమువల్లనే సాధ్యము కాగలదని, రైతాంగమునకు స్వంత ఆస్తిపై మమకారము హెచ్చుగ నుండును గనుక, ఆ వర్గము విప్లవమునకు విముఖముగ నుండునని విశ్వసించుటవలన ఇతర దేశములందువలెనే భారత దేశమునందును కమ్యూనిస్టులు కార్మికులను వశము చేసుకొనుటకే ప్రయత్నించిరి. భారత జాతీయ కాంగ్రెస్ కార్మిక, కర్షక వర్గములయెడ విశేష సానుభూతి కలిగియున్నప్పటికిని, దేశ స్వాతంత్ర్య సంపాదనకే యావచ్ఛక్తిని వినియోగించి నందున, ఇతర రాజకీయ పక్షములు అధికారమును హస్తగతము చేసుకొనుటకు పరపరిపాలకులతో చేరిపోయినందున కార్మిక రంగమునందు కమ్యూనిస్టులకు తమ కార్యకలాపమును కొనసాగించుటలో ఎట్టి ప్రతిఘటన లేకుండెను.

దేశము స్వతంత్రమైన తరువాత, కాంగ్రెస్ పరిపాలనాయంత్రమును నడుపవలసివచ్చుటతో కార్మికవర్గనాయకత్వము పరాయి దేశముయెడల భక్తికలిగి, ఆ దేశపాలకులు ఆ దేశముల శిరసావహించు పక్షపరమైనందున ఖేశాభివృద్ధి కెట్టి ప్రతిబంధకము లేర్పడుతో స్పష్టమయ్యెను

అప్పట్నుంచియు కేంద్ర ప్రభుత్వము, కాంగ్రెస్ కూడ కార్మిక ఉద్యమము, కార్మికుల కోర్కెల విషయమై ప్రత్యేకశ్రద్ధ వహించి, జాతీయ కార్మికసంస్థను నెలకొల్పి, కమ్యూనిస్టు పక్ష 'ప్రతీప' నాయకత్వమునుండి కార్మికుల రక్షింప నారంభించిరి ఇందుకు తోడు కార్మికవర్గ నాయకత్వమున చీలికలు ఏర్పడి, కమ్యూనిస్టుప్రాబల్యము పూర్తిగ విచ్ఛిన్నమైపోయెను రైల్వేతంతీ, తపాలా పనివాడిసమ్మె విఫలమగుటకు ముఖ్యకారణ మిదియనియే చెప్పవచ్చును రైల్వే పని వారందరు దేశముయెడ తమ బాధ్యతల గ్రహించి సమ్మెలో పాల్గొనకున్నందుకు అభినందింపతగియుండిరి.

ఇతర పరిశ్రమలయందున్న కార్మికులును రైల్వే పని వారి ననుసరించి, ప్రతి స్వల్ప విషయమునకు సమ్మెకు దిగక దేశ సంపదను వృద్ధిచేయుటకు తోడ్పడెదరు గాక. గత మాసములో ఉప ప్రధాన మంత్రి సర్దార్ పటేల్ తెలిపినట్లు ముందు దేశ సంపదను వృద్ధిచేసిన, అనంతరము ఆ సంపదను అందరు పంచుకొనవచ్చును. కమ్యూనిస్టులకు రైల్వే, తంతీ, తపాలా సమ్మెవైఫల్యము యథార్థ స్థితిని బోధపరచగలదు. అనేక ప్రాంతములందు విధ్వంసక చర్యలకు జరిపి, ప్రభుత్వ యంత్రమును స్థంభింప చేయుటకు వీరు జరిపిన ప్రయత్నము లన్నియు విఫలమయినవి. కార్మికులకు వర్గ చైతన్యమే గాక, రాజకీయ చైతన్యముకూడ కల్గినదని వీరు గ్రహించియుండుటవలననే, ఇంతవరకు వదలివేసిన పేద రైతుల, వ్యవసాయ కూలీల సంఘటితపరచి, బలాత్కారముగ భూస్వాముల పొలముల ఆక్రమణకు పురికొల్పనారంభించిరి. కృష్ణా జిల్లాయందలి జమీందారీలలో ఇట్టి ప్రయత్నములు చేసిరి. ఫలితములను సాధించిరి. కాని ఆ ఫలితములు అస్థిరములైనవి.

ఇప్పుడు నిజాంసంస్థానమునందు ముఖ్యముగ తెలంగాణా ప్రాంతములో కమ్యూనిస్టులు ఈ విధానమును అమలుజరుపుచుండిరి. మిలిటరీ ప్రభుత్వము తలపెట్టిన వ్యవసాయ సంస్కరణలు శీఘ్రముగ అమలుజరిగిన ఈ ప్రాంతమునందును కమ్యూనిస్టు కార్యక్రమము విఫలము కాక తప్పదు. ప్రజలు యథార్థమును గ్రహించిన కమ్యూనిస్టు విధానమును అనుసరింపరని విఫలమైన 'రవాణా' సమ్మె ఋజువు చేయుచున్నది.

సైన్యంలో దాక్షిణాత్యులకు స్థానం

పార్లమెంటులో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 10 గడచిన 6 నెలలలో మిలిటరీలో చేర్చుకోబడిన వారిలో నూటికి 32 మంది దాక్షిణాత్యులేనని, సర్దార్ బల్దేవ్ సింగ్ రైట్ ఎన్ జి. రంగాగారు వేసిన ఒక ప్రశ్నకు సమాధానముగా చెప్పిరి దక్షిణ భారతదేశంలో ప్రజలకు మిలిటరి అంటే ఉత్సాహం గలుగజేసి సైన్యంలోకి ఆకర్షించడానికి ఇతర ప్రాంతములలో వలె ఉత్సవాలుగాని తిరునాళ్లుగాని, ఏమి జరపటం లేదని రంగాగారు ఫిర్యాదు చేయగా ఏమి లేకపోయినా సైన్యంలో నూటికి 32 వంతులు దక్షిణాది వారు చేరారని బల్దేవ్ సింగ్ ఛలోక్తి అన్నాడు తిరునాళ్లు అడపదడప దేశం అంతటా జరిగేట్లు చూస్తానని రక్షణ శాఖా మంత్రి హామీ ఇచ్చెను.

పోతు ఇళ్ల కార్ఖానా

న్యూఢిల్లీ, మార్చి 10. వార్షికుసకు 100 పోతు ఇళ్ళను తయారు చేయగల ఫాక్టరీ ఒకటి ఈ సంవత్సరం మధ్య భాగంలో పని ప్రారంభిందనని, ఈ ఫాక్టరి నిర్మాణం కింద 60 లక్షలు ఖర్చు అగునని, ఇవి తయారు చేసే ఇల్లు ఒక్కొక్కటికి రూ 2500 ఖరీదు చేయునని రాజకుమారి అమృత్ కౌర్ హెచ్ వి కామత్ గారికి తెలియజేసెను

కాశ్మీర్ కమిషన్ కార్యక్రమం

రావల్పిండి, మార్చి 10 కాశ్మీర్ కమిషన్ 12వ తేదీకి రావల్పిండికివచ్చి, అచ్చట 12, 13వ తేదీలలో కొంతమంది పాకిస్థాన్ అధికారులను చూతురు 14వ బయలుదేరి 'అజాద్, కాశ్మీర్' కార్యస్థానమైన ముజఫరాబాదుకు వెళ్లి అచ్చటనున్న కొందరిక శిబిరమును చూతురు తిరిగి 17వ తేదిన రావల్పిండి చేరుదురు 19వ తేదీ రాత్రిండికండి బయలుదేరి, బారాముల్లా వెళ్ళెదరు. అచ్చటినుండి మార్చి 21వ తేదీ తిరిగి రావల్పిండి వచ్చెదరు మార్చి 22, 23 తేదులలో గిల్గిట్ ప్రాంతమున పర్యటించి, తిరిగి రావల్పిండిచేరి అచ్చటి నుండి మార్చి 23వ తేదిఢిల్లీ చేరెదరు

సోవియెట్ బడ్జెట్‌పై చర్చల ప్రారంభం

మాస్కో, మార్చి 10 సోవియెట్ బడ్జెట్‌నుగూర్చి, ఇతర ప్రధాన రాష్ట్రాలకు గూర్చి చర్చించుటకై నేటి మధ్యాహ్నం క్రెమ్లిన్ భవనంలో సుప్రీం సోవియెట్ సమావేశమైనది ప్రధాని స్టాలిన్‌గారి, అతని మంత్రివర్గము మొలటావ్‌గారి మొదటి పోజరుకాలేదు. కాని సోవియెట్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, విదేశాంగ మంత్రి విషిన్‌స్కీ హాజరైరి.

"ప్రజలపై అదనపు పన్నులు విధింపదలచలేదు"

హైదరాబాద్ పౌరపరిపాలనాధికారి ప్రకటన

1949-50 లో అభివృద్ధి పథకాల క్రింద విశేష ధనవ్యయం

హైదరాబాద్, మార్చి 10 హైదరాబాదు ప్రభుత్వ ఆర్థికసభ్యుడు డి ఆర్ ప్రధాన్‌గారు నేడు 1358 ఫసలీ రివైజ్డు బడ్జెటును పెట్టి చేయుచు, గత సంవత్సరం అంచనా చేయబడిన 8 కోట్ల లోటును కోటిన్నరకు తగ్గించడమైనదని తెలిపెను

లాయకాలీ మంత్రి వర్గము గత ఆగస్టులో 1358 ఫసలీ బడ్జెటు ప్రవేశపెట్టుచు, 1357 ఫసలీ రివైజ్డు బడ్జెటు అంకెలను, 1358 ఫసలీ అంచనా అంకెలనూ కూడ వాస్తవమునకు భిన్నముగ చూపించెను. ఆయా బడ్జెట్లలోని లోపములన్నియు యిప్పుడు సరిదిద్దవలసి వచ్చెను ఈ గురుతర భారమును ఆర్థికసభ్యుడు, కార్యదర్శి లక్ష్మీ నారాయణు ప్రగార్లు నిపుణతతో నిర్వహించిరనవచ్చును. ఇదంతయు చేయుటకు వారు దాదాపు మాసములు శ్రమించిరి

ప్రధాన్‌గారు నిన్న సాయంకాలము పామంజిలో పత్రికాగోష్ఠి యేర్పాటు చేసి, రివైజ్డు బడ్జెటు వివరములు వెల్లడించుచు ఇట్లనిరి మొత్తం 24 కోట్ల బడ్జెటులో దాదాపు 8 కోట్ల లోటును రద్దు చేయవలసి వచ్చినది ద్రవ్యోల్బణ పరిస్థితి నరికట్టు ఉద్దేశ్యముతో సమకూరుకాం గల బడ్జెటు తయారుచేయుటకు కృషిచేయడమైనది ఇంతచేసినను లోటును పూర్తిగ రద్దుచేయు సాధ్యపడలేదు. కోటిన్నరకు తగ్గించగలిగితిమి హైదరాబాదు ఆర్థిక వ్యవస్థ స్వతహాగా పదిలమైనదే కాని ప్రస్తుతము, చాలా జబ్బుపడి ఆరోగ్యము కోలుకొంటున్నవాని స్థితిలో వున్నది. ఇకముందు 'ఆరోగ్య' లోపమేమి కలుగకుండుట నిశ్చయమే అయినను, ఈ కోలుకొనే స్థితిలో చాలా జాగ్రత్తవహించి వుండడము అవసరము "

పి రింకనూ ఈ క్రింది వివరములను తెలిపిరి.

ప్రస్తుతం రివైజ్డు బడ్జెటులో సైన్యము, పోలీసు, కాందిశీకుల మొదలగు పద్దుల కింద వ్యయము చాల తగ్గించబడెను. విదేశాంగ శాఖ, ఏజెంట్సు జనరల్ కార్యాలయాలు మొదలగువాటిని రద్దుచేయుట వల్ల కూడ చాలా వ్యయం మిగిలిరచ్చెను

ఇక ఆదాయము విషయములో, రెవిన్యూ ఆదాయము, అంచనాకంటె 75 37 లక్షలు అధికముగ నుండునని, తలచబడుచున్నది సుంకములశాఖ రాబడి 200 నుండి 250 లక్షలకు, అడవులశాఖ రాబడి 70 నుండి 80 కి, కాగితం చెలామణీమీద 119 14 నుండి 124 89 శాఖ పన్ను ద్వారా 125 నుండి 150 లక్షలకు ఆదాయము పెరుగునని అంచనా వేయుచున్నది

తపాలా సౌకర్యముల వ్యాప్తికి 16 18 లక్షలు, రేషనింగు, తదితర కంట్రోళ్ళు తిరిగి అమలుజరుపుటకు 15 91 లక్షలు, ఖర్చు అగునని అంచనా.

విద్యకు 264 92 లక్షలు, వైద్యము, ప్రజారోగ్యములకు 98 19 లక్షలు, వ్యవసాయమునకు 22 లక్షలు, పశు వైద్యమునకు 13 లక్షలు, పరపతిసంఘాలకు 17 31 లక్షలు, మునిసిపాలిటీలు మొదలైన వాటి అభివృద్ధికి 60 04 లక్షలు ధారపములు, రాకపోక మార్గములు 153 7 లక్షలు, నీటిపారుదల సౌకర్యములకు 65 84 లక్షలు, ధూమ నివారణపనులకు 60 93 లక్షలు కేటాయింపబడినవని ప్రాథమిక విద్యకు, అవసరమైతే, మరికొంత సొమ్ము ఇచ్చుటకు నిశ్చయింపబడినది. కాందిశీకులకు సహాయ పునరావాస కార్యాలకు 58 లక్షలు ఏర్పాటు చేసిరి

ఆయ్యాయము మధ్య గలతేడాను భర్తీ చేయుటకు ప్రభుత్వము పర్చేసు కలుపుకొనుట, స్టాంపు డ్యూటీ రెట్టింపు చేయుట, పెట్రోలుపై గాలనుకు 2 అణాలు పన్ను వేయుట చేసినది. ఇందు వలన సాలుకు 5 లక్షల ఆదాయము వచ్చునని అంచనా పోలీసుకు వ్యాయ పరిపాలనా శాఖకు అనుమ్యయము జాగీర్ల నుండి రావట్టలచినది వీటన్నిటి ఫలితముగ బడ్జెట్ లోటు 202 24 లక్షల నుండి 150 82 లక్షలకు తగ్గింపబడినది. పర్చేసును ఫిబ్రవరిలో స్వాధీనము చేసికొనిరి. ఈ సంవత్సరము ఇక ఈ 8 నెలలోను, ఇటి నుండి వచ్చు ఆదాయము 100 62 లక్షలుండునని, ఖర్చు 40 44 లక్షలుండునని అంచనా అదనపు ఆదాయం మొత్తం 60.18 లక్షలలో నిజాముకూ- రాకు మారులకు ఇవ్వవలసినది, ఇవ్వగా 28 92 లక్షలలోటును సరిపుచ్చుకొనుటకూ ఉపయోగము పడును. స్టాంపు డ్యూటీ రెట్టింపు చేసినను పరిసర రాష్ట్రములలోని రేటుకు తక్కువగనే ఉండును కాని 8 లక్షల అదనపు ఆదాయము వచ్చును జాగీర్లలో పోలీసు, న్యాయపాలన శాఖలను స్వాధీన పరచుకోవడమైనది. కనుక, జాగీర్లనుండి ఇందుకుగాను 8½%

కొచ్చిన్-తిరువాన్కూర్ ఏకీకరణ

వి. పి. మీనన్ ప్రకటన

ఎర్నాకులం, మార్చి 10 కొచ్చిన్, తిరువాన్కూరు సంస్థానములలోని జిల్లా కాంగ్రెసు కమిటీలు రెండూ, ఆ రెండు సంస్థానములను ఏకీకరించుటకు అంగీకరించుటచేత కొచ్చిన్-తిరువాన్కూరు యూనియనును నిర్మించుట కేమి కష్టం లేదని, ఈ రెండు సంస్థానములు ఒకదాని నొకటి ఆనుకొనియుండుటచేత వాని ఏకీకరణము వల్ల ప్రజలకు చాల ప్రయోజనములు సిద్ధించుననీ సంస్థానశాఖా సలహాదారు వి. పి. మీనన్ నేడు ఇక్కడ పత్రికా గోష్ఠిలో వివరించెను

కొచ్చిన్ తిరువాన్కూరు సమైక్యత వలన ఐక్య కేరళ రాష్ట్రమునకేమైనా ఆటంకము కలుగునా యని ఒకరు ప్రశ్నింపగా, తనభని సంస్థానముల ఏకీకరణమునకే సంబంధించినదనీ వి పి మీనన్ బదులు చెప్పెను ఈ రెండు సంస్థానములు ఏకమైనప్పుడు ఆ సమాఖ్యలోని ప్రజలు ఇండియా పౌరులలెనే పరిగణింపబడుదురనీ, ఆ సమాఖ్య కేంద్ర ప్రభుత్వములో రాష్ట్రములవంటి సంబంధములనే కలిగియుండునని కూడ అతను చెప్పెను

తిరువాన్కూరు ప్రచారశాఖపై కేంద్రాధికారం

త్రివేంద్రం, మార్చి 9. తిరువాన్కూరు ప్రచార, బ్రాడ్‌కాస్టింగు విభాగం భారత ప్రభుత్వాధికారం క్రింకకు మార్చబడుతుందని తెలుస్తున్నది. తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానాలు ఐక్యంకావడానికి సుముఖంగానే ఈమార్పు జరుగుతుంది

దక్షిణాఫ్రికా రాష్ట్రాలలో ఎన్నికలు

డా॥ మలాన్ పార్టీకే మెజారిటీ బలం

జొహాన్స్‌బర్గ్, మార్చి 10 దక్షిణాఫ్రికాలో జరిగిన రాష్ట్రీయ ఎన్నికలలో ప్రధాని డేనియల్ మలాన్ పార్టీయైన నేషనలిస్టులకు అంతటా మెజారిటీ లభించగలదని నేటి ఉదయం ద్రువపడినది. ఇంక ఒక స్థానం మాత్రమే తేలవలసియున్నది పాలుకు రాష్ట్రాలలోనూ కలిపి ఫలితాలీ క్రిందిరీతిగా ఉన్నవి

నేషనలిస్టులు 85, యునైటెడ్ పార్టీ 73, కార్మికులు 3, స్వతంత్రులు 3 స్వతంత్రులలో ఒకడు నేషనలిస్టుల పక్షమే వహించును తేలవలసిన ఒక స్థానం కూడా నేషనలిస్టులకే వచ్చినచో మిగతా పార్టీల ప్రతి పక్షమంతా కలిసి 83, నేషనలిస్టులు 87 అయి, 4 స్థానాల మెజారిటీ లభించును.

నేషనలిస్టుపార్టీ ఈ ఎన్నికలలోనూ తమ జాతివిచక్షణ విధానముచే ప్రబలంగా ప్రచారంచేసి గెలిచినది.

తీసుకోవలసిన జాగీర్ల కమీషన్ వారి నూచన ప్రకారమే అమలు జరుపబడును ఇందువలన 10 లక్షలు ఆదాయంవచ్చునని అంచనా.

ప్రజలు అసాధారణ స్థితిగతులనుండి ఇప్పుడిప్పుడే తేరుకొనుచున్నారు. కావున అదనపు పన్నులు విధింపదలచలేదు

భారీ పనులకు కేటాయింపులు

ఈసంవత్సరం భారీ పనులలో, తుంగభద్రా ప్రాజెక్టుతో పాటు నీటి పారుదల సౌకర్యములకు గాను 175 లక్షలు, నిజాం సాగర్ హైడ్రో ఎలెక్ట్రిక్ వర్కుసుకు 21 లక్షలు, రాష్ట్రపు 56 లక్షలు, భవనములకు 83 లక్షలు, రైల్వేలకు 75 లక్షలు, రేగడిఘాట్ విమాన శ్రమయానికి 40 లక్షలు, మ్యునిసిపల్ వర్కుసుకు 54 రీలక్షలు, గోదావరి లోయ అభివృద్ధిస్కీముకు 115 22 లక్షలు కేటాయింపబడినవి

మన్నులకు తగిన పరిహారం ఇచ్చి రద్దుచేయు విషయమును ప్రభుత్వము ఆలోచిస్తున్నదని ఆయన చెప్పెను. జాగీర్దారులకు ఇచ్చేది పరిహారం కాదనీ, వారి ఆదాయంలో నిర్వహణ ఖర్చులు తప్ప మిగిలినదంతా వారికి ఇవ్వబడుతున్నది "

బడ్జెటును తయారు చేయుటలో ద్రవ్యోల్బణ పరిస్థితినీ, ప్రజలు కష్టాలు పడి ఎక్కువ పన్నులు చెల్లించలేకుండా ఉండుటకూ గమనించబడినదని ఆయన చెప్పెను. ఇప్పుడు పెంచబడిన పన్నుల్లో స్టాంపుపన్ను, విక్రయపన్నులు మాత్రమేనని, ఇవి దీనతరగతి ప్రజలకు మొక్కువ కష్టాన్ని కలిగించనీ అతను చెప్పెను.

ఇండోనీషియాపై మండలి చర్చ

(1-వ పేజీ తరువాయి)

డం అంటే, సైన్యమును కూడా యథేచ్ఛగా పునర్నిర్మించుకో వచ్చునని రిపబ్లిక్ అభిప్రాయపడుతున్నది. ఈ అభిప్రాయమే సరి అయితే, ఇక ఈ దౌర్జన్య చర్యలకు అంతెక్కడ? 8 ఏళ్లుగా ఏ సైనికవర్గాలు ఏ హింసావాదులు ఇండోనీషియా లో సామరస్య సాధనకు అడ్డు పడుతూ వచ్చారో ఆ హింసావాదులందరినీ తిరిగి మా చేతులతో అధికారమును కట్టిబెట్టుకోనేనా భద్రతా మండలి ఆదేశిస్తున్నది?

ఈప్రతిపాదనవలన చాలా ఘోరమైన దారుణ పర్యవసానములు సంభవించగలవు. ఫెడరల్ వాదులందరికీ మేము విశ్వాస ద్రోహంచేసినవారం అవుతాము.

అదీగాక రిపబ్లిక్ ప్రభుత్వమును తిరిగి నెలకొల్పుటవలన అనేక క్రొత్త సమస్యలు ఏర్పడగలవు మళ్ళీ క్రొత్త సంధి సరిహద్దులు క్రొత్త సంధి ఒప్పందిక ప్రాపులో వలసి ఉంటుంది మళ్ళీ ప్రతి చిన్న విషయం మీద గిల్లికజ్జాలు, ఒడంబడికను, సరిహద్దు గీతలను అతిక్రమించారని అపనిందలు ఆరోపణలు ప్రారంభం కాగలవు ఇది పట్టి అర్థరహితమైన వాయాస. ఇంతకన్న మేము చేసిన రౌండు టేబుల్ సమావేశ ప్రతిపాదన ఏవిధంగా చూసినా అనేకరెట్లు నయం ఈ ప్రతిపాదనను స్వీకరించడంలో రెండు ప్రధానమైన లాభాలు ఉన్నవి

ఒకటి, భద్రతామండలి తీర్మానంలో చెప్పిన రేడికన్నా ఒక ఏడాదిముందుగా ఇండోనీషియాకు స్వాతంత్ర్యం లభిస్తుంది.

రెండు, స్వాతంత్ర్యం ఇచ్చే రేదిని ఇట్లా సన్నిహితం చేయడంవలన, సమీప కాలంలో ఉంటే కష్టనిష్ఠురాలనేకం తప్పించడానికి వీలవుతుంది

నెదర్లాండ్సు ప్రభుత్వం చేయుచున్న ఈప్రతిపాదన అపారమైన అత్యుత్సాహంతోను ఉదారబుద్ధితోను కూడుకొన్నదని భద్రతామండలి గుర్తించగలదని ఆశించుచున్నాను డచ్చివారు చేయుచున్న ప్రతిపాదనకు భద్రతామండలి తీర్మానమునకూ కొన్ని అంశములలో వ్యత్యాసం ఉన్నదని నేను అంగీకరించుచున్నాను. భద్రతామండలి తీర్మానమును అక్షరాలా అనుసరించవలెననిగాక భద్రతామండలి లక్ష్యమును త్రికరణశుద్ధిగా నెరవేర్చవలెనని మాత్రమే మము తాపత్రయపడుతున్నాము. ఇండోనీషియా భవిష్యత్తు కన్నకూడా మేము తీర్మానపాళమే ఎక్కువ ప్రధానమని అనేవారు ఎవ్వరూ ఈసభలో ఉండరని నా నమ్మకం "

అటుపిమ్మట ఫిలిప్పీన్స్ ప్రతినిధి జనరల్ కాల్లోన్ రాయ్యలో మాట్లాడుతూ, డచ్చివారు రిపబ్లిక్ ప్రభుత్వమును శీఘ్ర కర్తాను తిరిగి రానివ్వటంలేదు. అంటే, దానికి కారణం లేకపోలేదనీ, డచ్చివారు ఇతర ప్రదేశాలలోలాగా మధ్యజావాలో కూడా ఒక కీలుబొమ్మ రాష్ట్రప్రభుత్వమును నెలకొల్పవలెనని ప్రయత్నించుచున్నారనీ, డచ్చివారు వైముఖ్యానికి ఇదే ప్రధానహేతువని విమర్శించిరి

రెండు శాఖలతో మాట్లాడడం, చేయవలసిన వ్యవహారాన్ని బరగనెయ్యడం, అహంకరించి ధిక్కరించడం వద్దన్నపని చేసి మాట్లాడకుండా కూర్చోడం డచ్చి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం లో ఇప్పుడు ప్రధాన లక్షణాలు అయినవనీ, డచ్చివారి వైఖరి ఇలాఉండగా, రిపబ్లికన్ వైఖరి దీనికి అన్నివిధాలా భిన్నంగా ఉన్నదనీ, రాయ్యలో ఉద్ఘాటించెను.

అనంతరం ఇండోనీషియా రిపబ్లిక్ ప్రతినిధివర్గనాయకుడైన ఐ ఎన్ పామార్ డచ్చివారి ప్రతిపాదనను ఖండించుచూ ఈ క్రింది విధంగా ఉపన్యసించెను -

ఆతను ప్రతిపాదనలను ఎవరైనా నాతిరస్కరించడం నట్టి అవ్యక్తం లేక మౌఖ్యం అరికించేరీతిగా డచ్చి ప్రతినిధి మాట్లాడడు డచ్చివారికో మాకుగల చిరకాలానుభవము, వారివల్ల పొందిన అపాధంగములు అన్నిటినీ ఒక్కసారిగా విస్మరించగల్గినట్లయితే, మేము ఈ ప్రతిపాదనలను హృదయపూర్వకంగా స్వీకరించి ఉండేవారము, కాని గతాన్ని గతం చేస్తిన ఘోరమును విస్మరించడం మాకు సాధ్యం కాదు ఇండోనీషియాలో పరిస్థితి అదుపులో వున్నదని పైకి ఎన్ని ప్రగల్భాలు పల్కుతున్నా, తాము నడుస్తున్న మార్గం న్యాయమైనదని ఎంత నటిస్తున్నా, డచ్చివారిని వారి మనస్సులోలోపల కీడుశంకే ఉన్నదని, వారి అంతఃకరణనాదిని వెయ్యివిధాల వేధిస్తున్నదనీ నేను చెప్పగలను. డచ్చివారు జావాలో నాశీపద్ధతులను ఉపయోగించుచున్నారనా ప్రజలు పడుతున్న బాధలను ఊహించుకోవడానికే నాకు భయం వేస్తున్నది దక్షిణ సెలెబీస్ దీవులలో డచ్చి సైన్యములు ఇటీవల చేసిన దీక్షత్వములను విని నేను కంపించిపోయినాను. ఈ దుష్కార్యాలకు డచ్చి సైనికులే సాక్షులు ఉన్నారు.

జావా సుమత్ర మన్నది దీవులలో డచ్చి సైన్యం సాగించుచున్న అకారణ మారణహోమాన్ని విచారించడానికి ఐక్యరాజ్యసమితి ఒక దర్యాప్తు సంఘమును నియమించవలెనని కోరుచున్నాను.

రెండేళ్ళక్రితం డచ్చివారు దక్షిణ సెలెబీస్‌లో 40 వేలమంది ప్రజలను—స్త్రీలను పిల్లలను సైతం—నానా హింసలుపెట్టి వారి ప్రాణములను ఎలా బలి గొన్నదీ అక్కడివారికి అందరికీ తెలుసును ఆ విధంగా హత్య చేయబడినవారు రెండు వేలమందికన్న ఎక్కువ ఉండరని డచ్చివారు వాదించుచున్నారు ఇదే నిజం అయితే దక్షిణ సెలెబీస్‌లో జరిగిన సంఘటనల గురించి అధికారరీత్యా విచారణ చేసి తయారుచేసిన నివేదికను పెట్టుబెట్టడానికి డచ్చిప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతోంది? అన్యోన్య విశ్వాసంతోను పరస్పర ప్రేమతోను రాయబారాలు జరపవలెనని డచ్చిప్రభుత్వం కోరుతున్నది; పూర్వరంగంలో ఇంత విషాదగాథ జరిగి ఉండగా, మాకు ఇప్పుడు అమాంతం తమమీద విశ్వాసము ప్రేమ రమ్మంటే ఎక్కడనుండి వస్తవి? ఇది మమ్మాటికీ అసంభవం డచ్చివారితో రాయబారాలు జరపడానికి మేము సిద్ధంగానే ఉన్నాము. కాని ఈ రాయబారాలు భద్రతామండలి పర్యవేక్షణ క్రిందనే జరగాలి ఇకనైనా వట్టిమాటలు కట్టిపెట్టి క్రియలో మాటలు మాట్లాడుకోవాలి. డచ్చివారు వేసిన పథకం ప్రకారం, నెదర్లాండ్సు ఇండోనీషియా యూనియన్ అవతరించడమూ ఇండోనీషియాకు స్వాతంత్ర్యం ఇవ్వడమూ ఒక మాటే జరుగుతవి.

అనగా ఇండోనీషియాకు ఇచ్చే స్వాతంత్ర్యం, నెదర్లాండ్సు ఇండోనీషియా యూనియన్ రాజ్యాంగచే పరిమితమై ఉంటుంది. కాని డచ్చివారు స్వాతంత్ర్యం ఇస్తామని అంటున్నారు, దేనికి. గారంటే ఏమిటికి? వారి మాటలే దీనికి సాక్షులు అయితే, ఈ సాక్షులకు ఎంత విలువ ఇవ్వవలెనో మాకు తెలుసును.

మీ అభిప్రాయంలో మాకు ఇవ్వవలసిన స్వాతంత్ర్యానికి నిర్వచనం ఏమి? తెలియజేయవలసిందని కోరుతున్నాను అని డచ్చి ప్రతినిధిని పామార్ అడిగెను

"ఇండోనీషియా రిపబ్లిక్ ప్రభుత్వము శీఘ్ర కర్తాలో పునః ప్రతిష్ఠించుటకు డచ్చివారు అభ్యంతర పెట్టుచున్నారు. ఈ విషయంలో డచ్చివారు అవలంబించుచున్న వైఖరి దురవగాహ్యంగా ఉన్నది.

భద్రతా మండలి చేసిన ప్రతిపాదనలలో అక్షేపణీయమైనదిగాని ఆచరణ సాధ్యం కానిది కాని మాకేదీ కన్పించటం లేదు. అదీగాక డచ్చివారు కోరిన రేడికి చాలా ముందుగానే రిపబ్లిక్‌కు స్వాతంత్ర్యం ఇస్తామని చెబుతున్నారు స్వాతంత్ర్యం ఇచ్చిన తర్వాతే రిపబ్లిక్ ఎక్కడైనా తన ప్రభుత్వమును ఏర్పరచుకోవచ్చును గదా? అటువంటప్పుడు డచ్చివారు శీఘ్ర కర్తాలో పెంటనే రిపబ్లిక్ ప్రభుత్వమును ప్రతిష్ఠచేయడానికి ఎందుకు అభ్యంతరపెట్టుకున్నారో నాకు బోధపడంలేదు.

యుద్ధచర్యలద్వారా వాది ప్రతివాదులలో ఒకరిని నిర్మూలించే పద్ధతి అనెడి కాపు ఇంపితం కాజాలదు రాయబారములలో పాల్గొనుటకు ముందు రిపబ్లిక్ నాయకులకు సంపూర్ణ ప్రభుత్వ హోదా ఇవ్వడం అవసరం ఈ హోదా ఇవ్వనిదే వారు రాయబారులుగా తమ విధి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించజాలరు ఇండోనీషియాకు సత్వరమే స్వాతంత్ర్యమును ప్రాప్తింపజేయవలెనంటే శీఘ్ర కర్తాలో రిపబ్లిక్ ప్రభుత్వమును పునః ప్రతిష్ఠచేయడమే దానికి మొదటిమెట్టు అని నా ప్రభుత్వం అభిప్రాయ పడుచున్నది "

ఇండోనీషియా ప్రతినిధివర్గంలోఒకరు బాంకాకు ఎల్లి రిపబ్లికన్ నాయకులతో సంప్రతింపులు జరుపుకొనివారావడానికిడచ్చి ప్రభుత్వం అనుమతించినదని భద్రతామండలి అధ్యక్షుడు కిల్లపించెను

అనంతరం, సమావేశం వేసటికి వాయిదా వేయబడెను

జమీందారీల రద్దు

(1-వ పేజీ తరువాయి)

నిరీక్షిస్తున్నారనియు ప్రభుత్వమునకు తెలియనా?

స గవర్నరు జనరల్ అనుమతి ఇంకనూ రాలేదు. వచ్చిన మీదట అమలు జరుగును

ఆర్. వి. స్వామినాథన్ - 15 రోజుల్లో గవర్నరు జనరల్ అనుమతి వచ్చునని పూర్వపు రెవెన్యూ మంత్రి చెప్పినా అయిదు పదిహేనుల గడిచినదని ప్రభుత్వం వాయిదా పడుతోందా?

ముత్తయ్యచెట్టిగారు - గవర్నరు జనరల్ అనుమతివచ్చాక అయినా ప్రభుత్వము అమలు చేసెదమని చెప్పుటకు ప్రభుత్వమునకు అభ్యంతరమేమి?

స - గవర్నరు జనరల్ అనుమతి వచ్చనమ ఊహతో గిరంగులు తయారుచేయుచున్నాము

శ్రీ స్వామినాథన్ - గవర్నరు జనరల్ బిల్లును త్రిప్పంపాడన్న వార్త నిజమా?

స - నిజముకాదు

చేరం అమీరుద్దీన్ - పరిహారము రెవెన్యూ రిజర్వునిధినుంచి ఇచ్చెదరా? ఎట్లు ఇచ్చెదరు?

మజీద్‌గారు - ఈ పరిహారం వల్ల ద్రవ్యోల్బణము పెరుగునను కారణమున, దానిని నివారించుటకు గవర్నరు జనరల్ ఈ బిల్లుకు అనుమతి ఇవ్వలేదంట నిజమా?

స గౌరవ సభ్యునికి ప్రభుత్వమువారి కన్న గవర్నర్ జనరల్‌గారితో అన్యోన్యమైన సంబంధం ఉండిఉండవలెను (నవ్వు) మాకు తెలిసినంతవరకు అది సత్యదూరము.

శ్రీ ముత్తయ్యచెట్టి - ఎన్ని గ్రామాలలో సర్వే పూర్తిఅయినదని?

స - వేరే ప్రశ్న వేయండి.

డా॥ సుబ్బరాయన్ - జమీందారీ బిల్లుకు గవర్నరు జనరల్ అనుమతి ఆలస్యం అయినకొద్దీ రైతులలో అసంతృప్తి అధికమగుచున్నదని ప్రభుత్వమునకు తెలియునా?

స తెలియును అయితే యిటువంటి పెద్ద బిల్లులకు అనుమతి వచ్చుటలో పూర్వపరిశీలనకు కొంత ఆలస్యము జరుగుట సహజము. త్వరలోనే అనుమతి రాగలదని ఆశించుచున్నాను.

ప్రతిపక్ష నాయకులు అనవసరముగా యింత ఆలస్యమగుటకు ఏమి కారణము ఉండి ఉండవలెను?

స అది పరిశీలించబడుతున్న విషయ ప్రభుత్వమునకు తెలిసిన సంగతి.

మహిమాఖాన్‌గారు - ప్రభుత్వమువారు బిల్లును ఆమోదించుటకేగాని అమలుచేయుటకు భారీ అంతర్యములుగాదన్నది నిజమా?

స. కాదు ప్రభుత్వమువారి బిల్లు అమలుకు త్వరితో కుతూహలపడుతూ, అమలు జరుపుటకు ఎంతో ఆత్రపడు చున్నారని చెప్పుచున్నాను.

పైడా వెంకటనారాయణ పరిహారము తర్వాత సర్దుకోవడమనగా ఏర్పాటుతో

ఆర్థికస్థితి చక్కబడగానే "రామపాదసాగర్ ప్రారంభిస్తాము"

పార్లమెంట్‌లో మంత్రి గాడ్గిల్ హామీ

ప్రయత్నం చేసి అయినా ఈ ప్రాజెక్టును ప్రారంభించాలని కళా వెంకట్రావుగారి సూచన

న్యూఢిల్లీ, మార్చి 10. గనులు, విద్యుచ్ఛక్తి, వర్క్స్ శాఖ వ్యయం నిమిత్తం అధికవేళ శాసనసభ నేడు 18 కోట్ల రూపాయల బిలుకు మంజూరుచేసినది. దేశ ఆర్థిక స్థితిగతుల కారణంగా రాబోవు 130 కోట్ల రూపాయలు వ్యయమయే 'రామపాద్ సాగర్' వంటి ప్రాజెక్టులను వాయిదా వేసినప్పటికీ, సర్వతోముఖ యోజనం గల ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో భారత ప్రభుత్వం లాభనష్టాలను పాటించక వాటి భవిష్యత్ ప్రయోజనాలనే దృష్టిలో వుంచుకొంటున్నదనీ అధికవేళమంత్రి ఎన్. వి. గాడ్గిల్ గారు అన్నారు. సమస్తఐశ్వర్యాలతో తులతూగే దేశంలోనే తాను జీవించగలనని నమ్ముతున్నట్లు కూడా గాడ్గిల్‌గారు చెప్పారు. రామపాదసాగర్ ప్రారంభించడం నిశ్చయమనీ, ఆ ప్రారంభం యెప్పుడున్నదే ప్రశ్న అనీ, భారతరాజధాని ఢిల్లీనుండి మారదనీకూడ స్పష్టపరిచారు.

ఈ మొత్తమును మంజూరుచేయవలె సభవారిని కోరుచు పబ్లిక్‌వర్క్స్ మంత్రి యన్ వి గాడ్గిల్ గారు క్రిందిరీతిగా ఉపన్యసించిరి

ఈ పబ్లిక్‌వర్క్స్‌శాఖ నెరవేర్చి వచ్చినంత పనిని నెరవేర్చలేక పోవుటనుట నిజమే. కాని యింతవరకు నడచిన పని పంపృష్ఠికరముగానే యున్నది. పబ్లిక్‌వర్క్స్‌శాఖలోని సిబ్బంది సమర్థముగా పనిచేయకపోవుటయు, లంచగొండితనము చాలావరకు రూపుమాపుట అసమర్థతకూడా చాలావరకు తగ్గింపకేయబడెను. ఆఫీసర్లను ఎల్లప్పుడు గమనిస్తూ సాధించుచుండుట న్యాయము. వారికి ఉత్సాహకరమైన వాతావరణం కూడా తరచువారినిగూర్చి చెప్పవలయున్నది

కాశ్మీరులో పఠాన్‌కోటనుండి జమ్ము వరకు 65 మైళ్ల రోడ్డును పబ్లికువర్క్స్ వారు అహోరాత్రులు పని చేసి అద్భుతంగా నిర్మించిరి ఈ రస్తాను నిర్మించుటకు 93 బుల్‌డోజర్లు పనిచేసినవి. 14 వేల మంది పనివాండ్లు పనిచేసిరి. నిర్ణీతమైన గడువులోపలనే పని పూర్తియయ్యెను జమ్ములో కాందిశీకుల నివాసగృహములు నిర్మించుట, కురుక్షేత్రములో కాందిశీకుల ఆవాసమును నిర్మించుట బ్రహ్మాండమైన పనులే. అవి అత్యవసరకాలములో పూర్తిచేయబడెను. ఢిల్లీలో విదేశాల రాయబారుల నివాసము కొరకు 200 యకరముల ప్రాంతములో నిర్మాణము ఈ సంవత్సరము జరుగనున్నది. ఢిల్లీ మహాత్ముని అంత్యక్రియ స్థానమగు రాజఘాట్‌వద్ద పార్కు నిర్మింపకు కలకత్తాలో కొత్త పెలిఫోను ఎక్సేంజి భవనము నిర్మింపదలచు ఇండియా గవర్నమెంటు తొలుతగా ఢిల్లీలో ఫెడరల్ కోర్టు భవనము మొకటి నిర్మింపబడును. ఇండియా పార్లమెంటు కార్యాలయము మకాము చేయుటకు కొన్ని భవనములు నిర్మింపబడును

ఈ మధ్యన నూతన రాజ్యాంగ విధానము ప్రకారం లో అనుసరించి రాగలదు ఇండియా పార్లమెంటులో 705 మంది సభ్యులు (ఎనుగు సభలోను) చేరి కూడవలసినంత పనిని నెరవేర్చలేక పోవుటనుట నిజమే. కాని యింతవరకు నడచిన పని పంపృష్ఠికరముగానే యున్నది. పబ్లిక్‌వర్క్స్‌శాఖలోని సిబ్బంది సమర్థముగా పనిచేయకపోవుటయు, లంచగొండితనము చాలావరకు రూపుమాపుట అసమర్థతకూడా చాలావరకు నిర్మింపకేయబడెను. ఆఫీసర్లను ఎల్లప్పుడు గమనిస్తూ సాధించుచుండుట న్యాయము. వారికి ఉత్సాహకరమైన వాతావరణం కూడా తరచువారినిగూర్చి చెప్పవలయున్నది

కాశ్మీరులో పఠాన్‌కోటనుండి జమ్ము వరకు 65 మైళ్ల రోడ్డును పబ్లికువర్క్స్ వారు అహోరాత్రులు పని చేసి అద్భుతంగా నిర్మించిరి ఈ రస్తాను నిర్మించుటకు 93 బుల్‌డోజర్లు పనిచేసినవి. 14 వేల మంది పనివాండ్లు పనిచేసిరి. నిర్ణీతమైన గడువులోపలనే పని పూర్తియయ్యెను జమ్ములో కాందిశీకుల నివాసగృహములు నిర్మించుట, కురుక్షేత్రములో కాందిశీకుల ఆవాసమును నిర్మించుట బ్రహ్మాండమైన పనులే. అవి అత్యవసరకాలములో పూర్తిచేయబడెను. ఢిల్లీలో విదేశాల రాయబారుల నివాసము కొరకు 200 యకరముల ప్రాంతములో నిర్మాణము ఈ సంవత్సరము జరుగనున్నది. ఢిల్లీ మహాత్ముని అంత్యక్రియ స్థానమగు రాజఘాట్‌వద్ద పార్కు నిర్మింపకు కలకత్తాలో కొత్త ట



ఒకవార — కార్బోల్ టెంటల్ క్రీముకు అని ఎందుకంటే

దంతమంజన, దుర్వాసనను తీసివేయు

ప్రత్యేక ఉదయమునను, భోజనమయిన పిమ్మట కార్బోల్ టెంటల్ క్రీముతో వాడుడు.

ఒండరు నోటీసు

మేజరు పంచాయతీ బోర్డు, కొండపల్లి.

ఎల్లరకు యిందు మూలముగా తెలియు నేయట మీమనగా కృష్ణాజిల్లా విజయవాడ తాలూకాలోని కంపర్ల గ్రామ మేజరు పంచాయితీబోర్డు తాలూకు కంపర రోడ్లు, తారురోడ్డు, క్వారిరబ్బిషురోడ్లు వేయుటకు 1949-50 ఉదుత్సరమునకు టెండర్లు 15 వ తేదీ గం॥ 10½ నంచి గం॥ 3½ వరకు పంచాయితీబోర్డు ఆఫీసులో శ్రీ ప్రెసిడెంటు గారిచల్ల తీసికొనబడును టెండర్లు పెట్టు కునేవారు పైచెప్పిన ఆఫీసులో వివరములు తెలిసికొని టెండర్లు పెట్టుకొనగలరు

2 పైచెప్పినకు కావలిన్న స్టేషనరీ సామానులు (పెన్సిల్లు, కలములు, పాలీలు, రబ్బర్లు, లెట్రాకాగితములు, టాపులు, ట్వయిన్ దారము, బ్లీచింగ్ పౌడరు మొదలగు) టెండరు సామానులు (పిడి సంతిర్లు, బర్నర్లు, కోస్తులు, చిమ్నీలు, అద్దములు వగయిరాలు) కన్సర్వెన్సీ సామానులు (పీపిళ్లు, బుట్టలు, పురికొనలు, ఎత్తడర్లు, సైకోసాయిల్ బర్లు, ఉప్పుబిన్న వగయిరాలు 1949-50 సం॥నకు కావలసియున్నవి. సప్లయిచేయగల వారు ది 1-4-49 తేదీ గం॥ 10½ నంచి 3½ వరకు సీల్డు టెండర్లు రు 100/- డిపాజిట్టుతో శ్రీ ప్రెసిడెంటుగారి ల్ల పంచాయితీబోర్డు ఆఫీసులో తీసికొనబడును అని యింతమూలముగా తెలియజేయనవ యినది

వివరములు కావలసినవారు యీ దిగువ అడ్రస్సుకు వ్రాసి తెలిసికొనగలరు

అర్కాల సంగాధరరావు,
ప్రెసిడెంటు,

రు. 500 బహుమతి

-(గవర్నమెంటు రిజిస్టర్డు)

నకిలి సంక్రాంతులు పోగొట్టుకొనుము

రంగులు వాడకుండా మా ఆయుర్వేద సుపరిచిత 'సెంట్రల్ మోహిని తైలము' వాడుచు 60 ఏండ్లవరకు మీ నెరసిన వెంట్రుకలు నల్లగా మారి, మంచి దృఢత్వమును తలనొప్పిని పోగొట్టు వెంట్రుకలు కొదిగా నెరిస్తే రు 2-8 బుడ్డి కొనండి 3 బుడ్డి లకిదు రు 6/-, ఎక్కువ నెరిస్తే రు 3 కి 1 బుడ్డి వాడండి: మూడు బుడ్డి లకిదు రు 8/- తలంతా నెరిస్తే రు 5/-కి బుడ్డి వాడవలెను మూడు బుడ్డి లకిదు రు 12/- ఇవి ఎనిదేయలేదని మళ్లపుచేస్తే రు 500/-కి బహుమతి విమ్మకానికి రు 0 1-0 స్టాంపులు పంపి గ్యారంటీ తీసుకొనవచ్చును

Shri Dimrabhik Aushadhalaya
No. 33 P. O. Tuaghar (24 Pergs)

తిరుపతిలో ప్రధాని రామస్వామిరెడ్డి

స్థానికాధికారుల స్వాగతం

తిరుపతి, మార్చి 7 మద్రాసు ప్రధాని ఓరుండూరు రామస్వామి రెడ్డియారు నిన్న కాత్రి ఇచ్చటికి చేరగా స్థానిక అధికారులు, తదితరులు ఆయనకు స్వాగతమిచ్చిరి. నేటిఉదయము ఆయన తిరుపతి కొండపైకి మోటారులోవెళ్ళి స్వామివారి దర్శనము చేసికొని, ఆటుపిమ్మట జాలాశయమును చూచెను దీని అభివృద్ధికి ప్రభుత్వమింకను అనుమతించలేదు.

ప్రధాని తిరుపతిలోని కాలేజీ స్థలమునకు తిరిగి వచ్చెను ఇచ్చట కొత్త భవనమునకు శంఖుస్థాపన జరుగవలసియున్నది ఇక్కడి ప్రధాని తిరుపతి దేవస్థానం పంహ్యాయక్షుడు కె వెంకట్రామయ్యగారు స్వాగతమిచ్చి స్వాగత పత్రము చదివి దేవాదాయాల బిల్లు దేవాలయపు ఆస్తుల నిర్వహణలోని అవినీతిని తొలగించి దగియున్నదనియు, తిరుపతి కొండపై జలాశయము శిథిలావస్థకు వచ్చి ప్రమాద స్థితిలో నున్నదనియు, ప్రధానిగారు దాని అభివృద్ధిపథకమును త్వరలో మంజూరు చేయవలెననియు, ప్రభుత్వమువారు తిరుపతిలోపట్టణ నిర్మాణచట్టము అమలు చేసి తిరుపతిని, పంచరములను ఆరోగ్యకరంతముగానూ, ఆకర్షకరంతముగానూ చేయవలెననియు, కాలేజికి పక్కాభవనంతి లేకపోవుటచే బి ఎస్ సి బి కామ్, కోర్సులు చదువగోరెడివారి దరఖాస్తులు నిరాకరించవలసివచ్చెననియు, పక్కాభవంతి లేకపోవుటచేత విశ్వవిద్యాలయము వారు కూడ ఈ కాలేజి ఎఫిలియేటు చేయుట మానుకుమని హెచ్చరించిరనియు, 11 లక్షల ఖర్చుతో ఈ భవనము కట్టబడుచున్నదనియు, 8 నెలలలో నిర్మాణము పూర్తి అగుననియు చెప్పెను.

మునగాల పరగణా

పశ్చిమ కృష్ణా కాంగ్రెస్ అధ్యక్షుని పర్యటన

విజయవాడ, మార్చి 7 పశ్చిమ కృష్ణా జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు కాకాని వెంకటరత్నంగారు గత మూడురోజులలో మునగాల పరగణాలోని పెక్కు గ్రామములం పర్యటించిరి కిరిపంట కేసపాలబుచ్చిరామశాస్త్రి, అనుముల రామకోటిందశర్మ, కొల్లు గోపయ్యగార్లు కూడెగలరు

కొత్తకోటలో కమ్యూనిస్టుచేహత్యగావించబడ్డ 8 కాంగ్రెసు వాదుల కుటుంబాలను పరామర్శించిరి కమ్యూనిస్టుల దురాగతాలను ఆరికట్టి కమ్యూనిస్టులను ప్రభుత్వానికి పట్టియిచ్చాలని గ్రామ ప్రజలకు ప్రబోధించిరి అక్కడినుంచి కేలఘర్రి వట్టిదారిలో నిజాం దాడుల్ గురియైన చీదళ్ల, మర్రిపాడు గ్రామస్థుల పరామర్శించిరి చేలమర్రిలో కమ్యూనిస్టులచేతి బాంబులకు గురియైన కాంగ్రెసు వారి కుటుంబముల పరామర్శించి బహిరంగసభలో ఉపన్యసించిరి మాదాపురంలో కాంగ్రెసు సేవకులయిన, కీ॥ శే॥ వీరన్న తిరుపతిగార్ల కుటుంబములను మాచి బహిరంగసభ జరిపి, కమ్యూనిస్టుల పట్టిగొనటలో ప్రభుత్వముతో సహకరించాలని ఉద్బోధించిరి

కరిరాలలో జరిగిన బహిరంగసభలో అరాజకవాదులైన కమ్యూనిస్టులు పట్టి ప్రభుత్వానికి అప్పగించుతామని గ్రామస్థులు వెంకటరత్నంగారికి హామీఇచ్చిరి

నిడిపురం, శ్రీరంగాపురం గ్రామములు మాచి మధ్యాహ్నం తెల్లబల్లి చేరిరి అచ్చట కాంగ్రెసువారుల మీటింగు జరుగనీయకుండా భోజన పదుపాయములు జరుగనీయకుండా గ్రామస్థులను ఒక వ్యక్తి బెదిరించెను కాని బహిరంగ సభ జరుపు ఏర్పాటు చేయగా ప్రజలు చాలామంది వచ్చిరి ప్రస్తుత వాగరిక ప్రపంచములో యీ లాంటి క్రబ్బుడుంకుట సిగ్గుచేటని వెంకటరత్నంగారు అనిరి రామాపురం, నడిగూడెంగ్రామములలో కమ్యూనిస్టుల దుశ్చర్యలను విమర్శీకరిస్తూ పలువురు ఉపన్యసించిరి గ్రామములో ప్రజలు వెంకటరత్నంగారికి స్వాగతము లిచ్చి తమకష్టములను తెలియజేయు మహజర్లు సమర్పించిరి ఆకుపాములలో జరిగిన బహిరంగ సభలో కమ్యూనిస్టుల చర్యలను ఖండించుచూ అమరయ్యగారు మాట్లాడిరి

బహుప్రయుక్త రాష్ట్రసమితి ఆంధ్రశాఖ సమావేశము

విజయవాడ, మార్చి 7 భాషాప్రయుక్తరాష్ట్రసమితి ఆంధ్రశాఖ సమావేశము ఈ నెల 13వ తారీఖున గోడేగట్లిలో జెండాలో పద్మనాయక పత్రికా కార్యాలయములో జరుగునని, ఈ నెల 9వ వారములో ఢిల్లీలో సమావేశము కానున్న నాయకత్రయసంఘమునకు సత్వర ఆంధ్రరాష్ట్రనిర్మాణము విషయమైలక్షయం మెమోరాండమును సమర్పించుటకు రాయబారవర్గమును ఎన్నుకొనుట మొదలగునవి జరుగునని కార్యదర్శి వ్రాసిరి.

కాంగ్రెస్ సంఘాల ఎన్నికలు

నర్సాపురం తాలూకా కాంగ్రెసుకు ఈ సంవత్సరము అధ్యక్షుడుగ నూకల రామస్వామి, ప్రధాన కార్యదర్శిగ దుగ్గిరాల సత్యనారాయణరావు, సహాయ కార్యదర్శులుగ పుదర్లి విశ్వేశ్వరరావు, జాస్తి వేంకటేశ్వరరావు, కార్యవర్గసభ్యులుగ నాదెళ్ల వెంకటసుబ్బారావు, పదికొండ వెంకట్రాజు, కలపాల సూర్యప్రకాశరావు, కంచర్ల రాజబాపయ్య, గూడపాటి వెంకటసుబ్బయ్య, చిగలూరు గోపాలకృష్ణయ్యగార్లు ఎన్నుకోబడిరి

నందిగామ తాలూకా కాంగ్రెసుకు ఈ ఏడాది కేపాల బుచ్చిరామ శేషయ్య శ్రేష్ఠిగారు అధ్యక్షుడుగ, దమ్మాలపాటి వెంకటప్పయ్యగారు ప్రధాన కార్యదర్శిగ, మద్దినేని సూర్యనారాయణగారు సహాయ కార్యదర్శిగ, వాసిరెడ్డి దుర్గా సదాశివేశ్వరప్రసాద్, ముత్తినేని నాగయ్య, పొన్నం బ్రహ్మయ్య, కొత్తారు వెంకటేశ్వర్లు, లగడపాటి రాఘవయ్య, శీలం కృష్ణారెడ్డి, అడుసుమల్లి సూర్యనారాయణరావు, వంగలేటి నారాయణరావుగార్లు కార్యవర్గ సభ్యులుగ ఎన్నుకోబడిరి

నందిగామ తాలూకా కాంగ్రెసుకు అధ్యక్షుడు గ జి బాలకొండారెడ్డి, ప్రధాన కార్యదర్శిగ కె దయానందరెడ్డి, సహాయ కార్యదర్శులుగ ద్వారం నాగమల్లు లేటిరెడ్డి, రాచంట్లి శిష్టగార్లు ఎన్నికైరి.

జగ్గయ్యపేట తాలూకా కాంగ్రెసుకు అధ్యక్షుడుగ, కె సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శిగ సోముల పెద్దసుబ్బారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగ యం పుల్లారెడ్డి, గ చిన్న రామయ్య, కార్యవర్గ సభ్యులుగ ఇంగూరు చిన్నారెడ్డి, కె ఎల్. నారాయణ, ఆర్ కె రామలింగారెడ్డి, సోములకుబ్బురెడ్డి, తిమ్మారెడ్డి గారి లక్ష్మీరెడ్డిగార్లు ఎన్నుకోబడిరి

జమ్మలమడుగు తాలూకా కాంగ్రెసుకు ఈ దిగువ కార్యవర్గము ఎన్నుకోబడెను అధ్యక్షుడు ఆర్. సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి యం దిబ్బారెడ్డి, సహాయ కార్యదర్శులు ఆర్. శివారెడ్డి, కె. ఎస్ పి నరసింహుల శ్రేష్ఠి, కార్యవర్గ సభ్యులు పెద్దసుబ్బారెడ్డి, కె. నారాయణరెడ్డి, ఆర్. మునిరెడ్డి, బి రామచంద్రశర్మ, వి కుర్లాయిరెడ్డి, సి నారాయణ, కంభం చిన్న సంజీవుగార్లు

జమ్మలమడుగు పట్టణ కాంగ్రెసుకు అధ్యక్షుడుగా భూపాళం సుబ్బరాయుడు కార్యదర్శిగా ధాయిపూలే తిరుపతిరావు, కార్యవర్గ సభ్యులుగా చెన్నంశెట్టి జారాయణ, లింగాల రామయ్య, కొటాం కిరయ్య, ఎస్ రంగప్ప, ధాయిపూలే పైకూరావుగార్లు ఎన్నుకోబడిరి

ఎమ్మిగనూరులో ఈనెల 5వ జరుగవలసిన ఎన్నికలు 17వ తేదీకి, 13వ తేదీ జరుగవలసిన ఎన్నికలు 13వ తేదికి వాయిదా వేయబడినవి.

విశ్వనాథపల్లి జంతుబలి నిల్పుదలకు సన్నాహాలు

విజయవాడ, మార్చి 7 కవితాలూకా విశ్వనాథపల్లి, పెద్దప్రోలు గ్రామాలలో ప్రతి సంవత్సరం మార్చి 13, 14 తేదీలలో నాంచారమ్మ జేవాలయం ముందు జంతువులను బలి యివ్వడం జరుగుచున్నది యీచేత పేరిట సంవత్సరమునకు 15 కేలు జీవాలు చంపబడుచున్నవి.

యీ సంవత్సరం యీ బలిని అరికట్టుటకు కాంగ్రెసు, కిసాన్ కాంగ్రెసు సేవాదళ శాఖవారు నిర్ణయించి పికెటింగు చేయుటకు 410 వందలమంది సేవాదళ వాలంటీర్లను రప్పించి, కార్యక్రమం జరుపుటకు నిర్ణయించారు ఆధికారులకు కూడా యీకార్యమునకు తోడ్పడగోరగా వారు అంగీకరించిరి గాన చాలకాలం నుంచి జరుగుచున్న యీఅనాచారమునకు యీ సంవత్సరంలో స్వస్తిచెప్ప ప్రజలెల్లరు తోడ్పడగోరుచున్నారు. యితర గ్రామములనుండి మొక్కుబడులకై వచ్చువారు జంతుబలి మానకొని పండ్లు, కొబ్బరికాయలతో దేవతను తృప్తిపరచవలసినదిగను కోరుచున్నారు. స్థానిక ఏర్పాట్లు, చేయుటలో గ్రామస్థులు అంగీకరించినందుకు సంతోషం అని ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్రాపాటి వెంకటసుబ్బయ్యగారు వ్రాసిరి

తూ. గో. జిల్లా పశు ప్రదర్శనము

కాకినాడ, మార్చి 6 తూర్పుగోదావరి జిల్లా ద్వితీయ పశు ప్రదర్శనము నిన్న జిల్లాకలెక్టరుఆర్ కోటేశ్వరరావుగారు ప్రారంభించిరి వివిధజాతుల ఎద్దు, ఆబోతులు, ఆవులు, గుర్రములు, కుక్కలు, కోళ్ళు, ప్రదర్శనములో చూపబడెను

పైండా సూర్యనారాయణగారు ప్రదర్శనమునకు పశువులు మొదలించిన వారిని ప్రశంసించిరి జిల్లా వేటరినరి ఆఫీసరు కె. మల్లికార్జునరావుగారు, పశుసంరక్షణ

అ. భా. పత్రికా సంపాదకుల స్థాయీసంఘం

సమాచారశాఖామంత్రి దివాకర్ ఉపన్యాసం

బొంబాయి, మార్చి 9 అఖిల భారత పత్రికా సంపాదకుల స్థాయీసంఘం ఇవాళ ప్రాద్దున 11 గం కు శాస్త్రిమహాల్ హోటలులో రాజమండ్రిరంగా సమావేశమయ్యెను. జేవదాస్ గాంధీగారు సభకు అధ్యక్షతి వహించిరి

అకాలమృతి చెంది, భారతీయ పత్రికారచనకు తీరని లోటు వాటిల్లజేసిన, ఎస్. ఏ. డ్రెల్వీ జీవితమును సంస్మరించుచూ పలువురు సభ్యులు ప్రశంసాపూర్వకముగా ప్రసంగించిరి. అధ్యక్షుడు ప్రతిపాదించిన ఒక సంతాప తీర్మానమును సభికులందరూ ఉత్తిష్ఠులై ఏకగ్రీవముగా ఆమోదించిరి

జి ఏ నటేశన్, హార్నిమన్, సయ్యద్ హుసేన్ ల మృతికి పరితపించుచు తీర్మానములు చేయబడెను

భారతప్రభుత్వ సమాచారశాఖకు స్టేట్ మంత్రి అయిన దివాకర్ గారు సభకు 12 గంటలకు విచ్చేసిరి. అధ్యక్షుడు దివాకర్ గారికి స్వాగత మిచ్చుచూ, మంత్రిగా నియమితులైనందుకు వారిని అభినందించెను

దివాకర్ గారు అధ్యక్షుని స్వాగతోపన్యాసమునకు ప్రత్యుత్తర మిచ్చుచూ, తానుకూడా ఎడిటరుగా రచయితగానే జీవితరంగములో అడుగిడితినని, పత్రికా సంపాదకులు పడుచున్న కష్ట నిష్ఠురము చెట్టిగా తాను బాగుగా ఎరుగునని చెప్పిరి

దేశముయొక్కయూ సమాజము యొక్కయు స్థిరత్వమును భగ్నపరచెడి ప్రతిపక్షతలను అరికట్టి మతపక్ష విరహితమైన ప్రజాస్వామ్య రాజ్యమును నిర్మించుటయే పత్రికలయూ ప్రభుత్వముయొక్కయూ సామాన్య లక్ష్యమై ఉండవలెనని, దివాకర్ గారు చెప్పిరి. ఆటుపిమ్మట చర్చనీయాంశ ప్రణాళికలోఉన్న అంశములను ఒక్కొక్కదానినే ఎత్తుకొని తగినరీతిగా సమాధానము లిచ్చిరి ప్రజారక్షణ శాసనముల పట్ల పత్రికా సంపాదకులకున్న వైముఖ్యమును తాను గ్రహించగలననీ, కాని సమాజమునకు క్షేమకరమైన కొన్ని శక్తులు దేశములో ఇప్పుడు విజృంభించి యున్నవన్న విషయమును ప్రభుత్వము మరువజాలదనీ, స్టేట్ మంత్రి ఉద్ఘాటించిరి. సభ్యులు అడిగిన ప్రశ్నలకు తిరిగి సమాధానములిచ్చిరి. దేశములో కొన్ని పత్రికలు, చాలా నీచమైనవనుచూ, అసభ్యమైనవనుచూ కొన్నిటిని ప్రాతలు వ్రాస్తున్నవనీ, ఈ నకళ్ళ పత్రికలు తమ విధంగా నిగ్రహించ లేనందు సభ్యులు అభిప్రాయపడిరి ఎక్కడబడితే అక్కడకుర్రకుంకలు, లేదా పట్టుకొని వచ్చుచున్న ఈచీనిందాప్రచార పత్రికలను గర్హించుచూ అ భా. పత్రికా సంపాదకుల సభ్యాధ్యక్షుడు దేవదాస్ గాంధీ మద్రాసులో ఇటీవల జేసిన ఒక ప్రకటనను ఆమోదించుచూ సభికులు ఒక తీర్మానము కావించిరి అ భా. పత్రికా సంపాదకుల రాష్ట్రీయశాఖలు రాష్ట్ర సలహా సంఘములు ఈ రకం పత్రికలమీద ఎప్పుడూ ఒక కన్నువేసి ఉంచవలెననీ, వాడ్డు మీరి ప్రవర్తించే పత్రికలను తగినవిధంగా శిక్షించి పత్రికా మర్యాదలను పాటించేటట్లుచేయవలెననీఅతీర్మానంలో కోరబడెను అ. భా పత్రికాసంపాదకుల వార్షిక సమావేశమును ఈసారి బెంగుళూరులో మే 20, 21, 22 వ తేదీలలో జరుపవలెనని నిశ్చయించబడెను.

కరుకూరులో మార్చి 6 న ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ యూనియన్ అధ్యక్షుడు పద్దాల్ చిట్టి, అట్లూరి వెంకటరత్నం, బండి తిరుపతియ్యగార్లు మరపిల్లి చిట్టిగారు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ ఆకయారులు, కాంగ్రెసు ప్రభుత్వములు చేస్తున్న ప్రజోపయోగకరమైన పనులు, కమ్యూనిస్టుల అరాజకచర్యలు, వ్యవసాయకూలీసమస్య, మొదలగు విషయములగురించి ఉపన్యసించిరి.

రాజమహేంద్రవరం బార్ కౌన్సిల్ అసోసియేషన్ వార్షిక సమావేశం సోమిన కామేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగినప్పుడు, కొత్తసంవత్సరమునకు సోమిన కామేశ్వరరావుగారు అధ్యక్షులుగను కె రాజారావు చౌదరిగారు కార్యదర్శిగను యెన్నుకొనబడిరి

సహకారోద్యమం

పేదలకు ప్రయోజనపడవలెను

ఆఫీసర్లకు మంత్రుల హితవు

చెన్నపట్నం, మార్చి 9 సహకారోద్యోగుల సమావేశం నేడుదయము సెనేటు భవనమున సహకార శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి అధ్యక్షతను జరిగెను సహకారశాఖకు చెందిన గెజిటెడు ఉద్యోగులు పలువురు, యితరశాఖల ఉన్నతోద్యోగులు సమావేశమునకు విచ్చేసిరి ప్రధానమంత్రి శ్రీ ఓ పి రామస్వామి రెడ్డి, పరిశ్రమలమంత్రి శ్రీ సీతారామరెడ్డి, ఫిర్కాఖీవృద్ధి మంత్రి శ్రీ రియస్ గురుపాదంగార్లు సభకు విచ్చేసి హితోపన్యాసము లొసగిరి (ప్రధాని ప్రసంగం నిన్నటి పత్రికలో ప్రకటంపబడినది.)

సహకారసంఘముల రిజిస్ట్రారు జే సి రయాన్‌గారు మిత్రులకుసభికులకు స్వాగతమొసంగుచూ సహకారశాఖలోగల 85 గెజిటెడ్ ఆఫీసర్లు యితర ఉద్యోగులు సభకు హాజరైయున్నారని సహకారశాఖ యిటీవల చాలాచిత్రవృద్ధిమై యున్నదని ప్రజాప్రభుత్వము అమలులో వచ్చినవాటినుండి యీఉద్యమముయొక్క పొలములదృక్పథము విశేష సానుభూతితో కూడినదై యుండుట చేత సహకారోద్యమ ప్రయోజనము జన సామాన్యమునకు పలు మార్గములలో ఉపకరించు విధమున అభివృద్ధి యగుటకు అవ్వవలసిన కలిగినదనిరి

జాయింటు రిజిస్ట్రారు ఎ పళనియప్ప మొదలగు అధ్యక్షులు గౌ॥ శ్రీ చంద్రమౌళిగారిని శ్రీ డబ్ల్యూ. ఆర్ యస్ సత్యనాథన్ గారి చిత్రపటమును ఆవిష్కరించుమని కోరుచూ శ్రీ సత్యనాథన్‌గారు రిజిస్ట్రారుగా సహకారశాఖాభివృద్ధికిచేసిన ఆమోఘసేవను స్మరించిరి

అధ్యక్షోపన్యాసము

సహకారశాఖ మంత్రి శ్రీ చంద్రమౌళిగారు శ్రీ సత్యనాథన్‌గారి చిత్రపటమును బహిర్గతమొనర్చి, శ్రీ సత్యనాథన్‌గారు సహకారోద్యమాభివృద్ధి విషయములో చాలా శ్రద్ధతో పనిచేసినారనియు, ఆయన చిత్రము ఆవిష్కరించుట తమకు సంతోషకరమనియు నుడివిరి సహకారసంఘములు కంట్రోలు వస్తువులలో వ్యాపారం సాగించుటకు మాత్రమే ఉద్దేశించబడు ఉత్పత్తి వినిమయ కార్యములు కూడా అని నిర్వచించుటకు పూనవలెను. ప్రజలకు అవసరమగు విషయములన్నిటిలో సహాయపడుటకే సహకారసంఘములు ప్రయత్నించవలెను మనదేశము రాజకీయ స్వాతంత్ర్యము బడసినది ఇక ప్రజలకు ఆర్థిక స్వాతంత్ర్యము సిద్ధించవలసియున్నది అయ్యది సహకారమువల్లనే సాధించవలెను సహకార సూత్రములు ఆదర్శములు భాగా ఆచరణలోపెట్టి ప్రజలకు సహాయపడే విషయములో ప్రభుత్వము మీద సర్వవిధముల తోడ్పడగలరు దేశములో గల గ్రామాలలో పగానికైనా సహకార సంఘములను ఏర్పరచవలెను అట్టిసంఘాల ద్వారా ప్రజలకు అవసరములైన ధనసహాయ్యము, ఆహార వస్త్రములు, వ్యవసాయ సనిముట్లు విత్తనములు ఎరువు మున్నగు వాటిని సులభసాధ్యముగా లభ్యమగునట్లు చూడవలెను ఈ కార్యములు గ్రామసహకార సంఘములద్వారా నేజరుగవలసియున్నది ప్రస్తుతము 900 గ్రామ సంఘాలు పనిచేస్తున్నవి వాటిసంఖ్య చాలా అభివృద్ధి చేయవలసి యున్నది. ఇప్పటికి 20 సంఘాలు బంజరు భూములు సాగు కార్యములు కూడాసాగిస్తున్నవి. అట్టి సంఘాలు, 2841ఎకరములు కొత్తగాసాగు క్రిందికి తేగల్గినవని, కుటీర పరిశ్రమలు చేతివృత్తులపరిశ్రమఆహారోత్పత్తివిక్రయము యీ సంఘములు చేపట్టుచూ ప్రజలకు ఉపయోగకరమవుచున్నవనిరి

సహకారశాఖామంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు సహకారోద్యోగులు తమ కార్యములో నిస్వార్థమభిమానము శ్రద్ధవహించి జనసామాన్యానికి సర్వవిధములలో సహాయపడుటయే లక్ష్యముగా నుంచుకొని పనిచేస్తేనే సహకారోద్యమంవల్ల ప్రయోజనము లాభము ప్రజలకు తెలియగలదనిరి

ఫిర్కాఖీవృద్ధి మంత్రి శ్రీ గురుపాదం గారు సహకారశాఖోద్యోగులు ప్రజలకు సహాయపడవలసినచ్చినపుడు నియమాలు అడ్డుగా నున్నవని చెప్పకుండా ఎంతవరకు వారికి సహాయపడుటకు సాధ్యమనే సంగతిని ఆలోచించి వ్యవహరించవలెనని హితవొసగిరి గృహనిర్మాణ సమస్య, మద్య నిషేధము ఫిర్కాఅభివృద్ధి, కార్యములు గ్రామాలను స్వయంపోషక మొనర్చుట మొదలు సమస్యలను తీర్చుటకు సహకార సంఘము తోడ్పాటు విశేషముగా కావలసియున్నందున సహకార శాఖోద్యోగులు బీదల అభ్యుదయమునకై పాటుపడ ప్రయత్నించవలెనని కోరిరి

జాయింటు రిజిస్ట్రారు శ్రీ కృష్ణస్వామి నాయుడుగారి వందనార్పణముతో కార్యక్రమము ముగిసెను

ఆదవానిలో ఏ.ఐ.సి.సి. సమావేశ సన్నాహాలు

తంతీ సౌకర్యాలగూర్చి తపాలాధికారి ప్రకటన

చెన్నపట్నం, మార్చి 9. ఏప్రిల్‌లో ఆదోనిలో జరుగనున్న ఏ. ఐ. సి. సి. సమావేశం సందర్భంలో, కరియు, విదేశీయు పత్రికా విలేఖరులు తమతమ పత్రికలకు వార్తలు పంపుటకు చాలా ఇబ్బంది ఉండునని, ఆదోనిలో తగు తంతీ సౌకర్యం లేకపోవడమే ఇందుకు కారణమనీ అధికార రీత్యా తెలిసినది. ఆదోనికి ఒక్క టెలిగ్రాఫ్ లైను ఉన్నది

మద్రాస్ సర్కిల్ టెలిగ్రాఫ్స్ డైరెక్టరు కె వి రంగనాథన్ నేడు ఆ ప్రాంత విలేఖరి కలుసుకొని అడుగగా, ప్రస్తుతం వున్న పదుపాయం ఏ ఐ సి సి. సమావేశ సందర్భంలో ఉండే పనికి ఎంత మాత్రం చాలదని చెప్పెను. ఎంతపని ఉండునో, పత్రికలవారు గానీ, సమావేశ కర్తలుగానీముందుగా తెలిపితేగాని వేరే ఏర్పాట్లు చేయుట సాధ్యముకాదని కూడ ఆయన చెప్పెను

విజయవాడకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ప్రయాణం

ఆదోని, మార్చి 7 అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశము ఇచ్చట జరుపుటకు నిశ్చయమైనట్లు తంతి వచ్చినందున జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి జ తిమ్మయ్యగారు ఇచ్చట జరుపవలసిన ఏర్పాటువిషయమై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంవారితో సంప్రతించుటకు నేడు విజయవాడ వెళ్ళిరి

స్థలం విషయమై కార్యవర్గ నిర్ణయం

మద్రాసు, మార్చి 10 మార్చి 27 న న్యూఢిల్లీలో జరుగు, వర్కింగు కమిటీ సమావేశంలో రాగల ఏ ఐ సి సి సమావేశం ఎక్కడ జరిగేది నిశ్చయమవుకుండుట

కాంగ్రెసు మహాసభ గుంతకల్లులో జరగాలని మొదట నిర్ణయించబడింది. కాని అక్కడి నీటి సౌకర్యం లేనందున మహాసభ ఏర్పాట్లు చేయవలసిన ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం వారు కర్నూలులో మహాసభ జరపాలన్నారు తదనంతరం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్యరంగా కాంగ్రెసు మహాధ్యక్షులతో సంప్రదించి ఆదోనిలో కాంగ్రెసు మహాసభ జరగాలని నిశ్చయించారు.

ప్రస్తుతం మద్రాసు వచ్చి ఉన్న కర్నూలుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు, ఎన్. శంకరరెడ్డి, కర్నూలులో మహాసభ ఏర్పాట్లు జరగడం లేదనీ, ఆదోనిలో జరుగుతున్నదనీ చెప్పారు

దక్షిణ ఆసియా భద్రత బ్రిటిష్ సామ్రాజ్యరక్షణ

వీటిలో ఆస్ట్రేలియా పాత్ర

న్యూఢిల్లీ, మార్చి 10 దక్షిణాసియా భద్రతను కాపాడు విషయములో ఆస్ట్రేలియా రాను రాను ఎక్కువ శ్రద్ధతి వహించవలసి ఉన్నది ఇండోనేసియా, బర్మాసమస్యలపైఢిల్లీలో జరిగిన సమావేశాలు రెండింటినూ ఆస్ట్రేలియాపాల్గొనటం, ఆగ్నేయాసియా, పశ్చిమపసిఫిక్ ప్రాంతాలలోని అందరి బాగుకూ ఆప్రాంతీయులతో సహకరించుటకు ఆస్ట్రేలియా సిద్ధంగా ఉన్నదని తెలియజేస్తున్నది ఆస్ట్రేలియా బ్రిటిష్ కామన్వెల్తు రక్షణలో పాల్గొంటున్నది ఒక స్థావరంగా ఇప్పటంచిన్నవలోతికల్లా సంపర్కానికి వీలయే బాంబులకు పరిశీలించే కేంద్రం ఆస్ట్రేలియాలోనే ఉన్నది పారిశ్రామికంగానూ, సాంకేతిక శాస్త్రాలలో ఎంతో అభివృద్ధి చెందినది కనుక ఆస్ట్రేలియా ఆసియాదేశాలకు ఎన్నో విధాలా తోడ్పడ గలదు." అని ఇండియాలో ఆస్ట్రేలియన్ హైకమిషనర్ గలాన్ నేడిచ్చట జరిగిన రోటరీక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ జెల్లడించెను

మెంజీస్ ప్రకటన

కాన్‌బెరా, మార్చి 10 ఆస్ట్రేలియా మాజీప్రధానీ, ప్రస్తుతం పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడూ అయిన రాబర్టుమెంజీస్ నేడు ఆస్ట్రేలియా పార్లమెంటులో మాట్లాడుచూ "బ్రిటిష్ సామ్రాజ్యరక్షణసహకం అంటూ ఒకటిలేకపోతే ప్రపంచంలో బ్రిటిష్ సామ్రాజ్యం మాటకు విలువఉండదు అని హెచ్చరించెను.

"ప్రాచ్యదేశాలలో కమ్యూనిస్టు వ్యాప్తిని నిరోధించుటకూ సామ్రాజ్య రక్షణనురక్షించుకొనుటకూ బ్రిటిష్ సామ్రాజ్యదేశాలసమావేశ మొకటి జరగవలెనని ప్రతిపాదించబడి ఉన్నది ఈ సమావేశంలో ఆయాదేశాల ప్రధాన వాయకులే పాల్గొనటం అవసరం. ఆస్ట్రేలియా తరుపున ప్రధాని ఛిఫ్లే అందులో పాల్గొనవలెను," అని అతడు వివరించెను.

హైదరాబాదుకు మైసూరు రిజర్వు పటాలం

బెంగుళూరు, మార్చి 10 మైసూరు సంస్థానానికి చెందిన ప్రత్యేక సాయుధ పోలీసుదళపు పటాలం మకాళికి ఈనెల మధ్యలో హైదరాబాదులో కమ్యూనిస్టు ప్రమాదాన్ని నిర్మూలించుటకు పంపబడ్డనున్నది మైసూరు రిజర్వు పటాలాలు ఇప్పటికి రెండు వరంగల్ జిల్లాలలో పని చేస్తూ మెప్పును చెందినవి ఈ దళాలకు మైసూరు స్టేట్ రిజర్వు పోలీసు కమాండెంటు ప్రత్యేక శిక్షణనిచ్చెను. ఈ దళాలను హైదరాబాద్ ప్రభుత్వం వచ్చే నెలలో తన పోలీసు బలంలోనే కలుపుకుంటుందని తెలుస్తున్నది. (ఆ. ప్రె.)

రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం వారు తదనంతరం ఆంధ

రేడియో ప్రోగ్రాములు

1949 మార్చి 13 ఆదివారం

విజయవాడ

847 1 మీటర్లు

ఉ 7-0 సుప్రభాతం 7-10 తె. వార్తలు 7-10 రి మధుసూదనరావు గీతాలు తరగి బాత్రి 9-15 7-30 విశ్వ విధి 8-0 ఇం వార్తలు 8-15 ఆర్కెస్ట్రా పా. 5-30 కళలపూజి ,హనుమంతరావు వీణ, తిరిగి 7-30 6-0 ఇం. వార్తలు, 6-10 స్టాటక వార్తలు. 6-20 బహురూపం, రికార్డులు 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7-15 తెలుగు వార్తలు. 7.45 చిత్రవాణి 8-0 పాలుపల్లి రామకృష్ణయ్య పంతులు పాట ద్వారం నరసింగరావు, ఫిడేలు. గ్రామ్వికి హనుమంతరావు మృదంగం 9-0 ఇం. వార్తలు. 9-30 తారావళము.

మద్రాసు (2)

ఉ 7-20 వధురమణి అయ్యగార్ 7-30 తారల రికార్డులు. 8-15 టాకీ గీతాలు 8-30 పాపాములరు 9-0 వాయిద్యం, 9-15 కొమడింగు (మలయాళం) 1-0 టి. వి. నడ తి పాట 1-30 ఇం వార్తలు. 1-40 శ్రోతలు కోరినవి 2-5 తెలుగు వార్తలు. 2-15 ఆట విడుపు. 3-0 బి ఎస్ రాజయ్యంగారు. 4-0 అరవం 4-30 వాయిద్యం. 5-30 పి ఎస్ రాఘవరావుగారు, 6-30 గ్రామస్థుల కార్యక్రమం పండితారాధ్యచరిత్ర—బుర్రకథ, త్రయాగ. 7-30 శ్రోతలు పరిచయము 7.45 కె గోపతి దేవి, పాట 8-30 ఆర్. కె వెంకట్రామ శాస్త్రి, 9-15 ఇం. వాయిద్యం 9-30 అబ్దులు కరీం ఖాను 9-40 ఎం. ఎ నరసింహాచారి 10-10 ఫిల్మ్ సంగీతం.

శ్రీజి యస్ సన్యాల్

శ్రీ జి. యస్. సన్యాల్ గారు ఆల్ ఇండియా రేడియోలో గొప్పు సంవత్సరములపైన పని చేసి యూనివర్సిటీలో స్కాలర్ షిప్ మీద రేడియో ఇంజనీరింగ్ లో ఉన్నత విద్యాభ్యసనమునకును, ప్రాక్టికల్ ట్రెయినింగును పొందుటకును ఇంగ్లండు వెళ్లియున్నారు. శ్రీ సన్యాల్ గారు ఈనెలాఖరుకు తిరిగి వచ్చి బి. ఆర్. కె (రేడియో) లిమిటెడ్, కలకత్తాలో పరిశోధనా శాఖలో చేరనున్నారు.

టెండరు

తాడిపత్రి మ్యునిసిపాలిటీ, తాడిపత్రి

దిగువ అయిటములకు, ఒక్కొక్క దానికి రు 10/- ల ధరావతు పైకము డిపాజిట్‌తో, కమిషనరుగారికి 20-3-1949 తేది లోగా చేరులాగున, సీల్డు టెండర్లు కోరబడుచున్నవి —

(1) 32 పెట్రోమాక్సు లైట్లు వెలిగించుట.
(2) స్టేషనరీ సప్లయి
(3) పనిగ్రాహము, ప్రస్తావిత్తులు సప్లయి.
(4) అచ్చుపని.

స్పెసిఫికేషనులు, వివరములకు రు 0-4-0 రసుముతో దరఖాస్తు చేయుడు.

9-3-1949 కమిషనరు.

నోటీసు

బెజవాడ సబ్ కోర్టు

A S 171/1948

అప్పీలెంటు :— గొపిశెట్టి మల్లయ్య, రెస్పాండెంట్లు - (1) శ్రీరుక్మిణీకృష్ణా బాయిల్డ్ రైస్ అండ్ ఆయిల్ మిల్ కంట్రాక్టర్స్ కంపెనీ, (2) బచ్చు కృష్ణయ్య Receiver in OS 561/46 EP 355/47, (3) పెక్కంటి రాధాకృష్ణమూర్తి పై ॥గా॥ తల్లి అప్పుతం, (4) పెక్కంటి అచ్చుతం, 5. జాబాల శేషగిరి—3, 4, 5॥ అచంటలో 6 మార్గు లేదు.

ఈ అప్పీలులో 3, 4, 5 రెస్పాండెంట్లకు నోటీసులు కూడా 18-3-49 తేదీ బాయిదా వేయబడినది సదరు వాయిదా నాడు రెస్పాండెంటు తమ ఆక్షేపణలు పగలు 10 గంటలకు పైకోర్టువారి దృష్టికి తీసుకొని వేసుకోవలెను, లేనట్లయితే వారి పక్షాన విచారించి తీర్మానించబడును.

సుబ్బిపాటి మల్లికార్జునరావు,
అప్పీలెంటు తరపు వకీలు.

రాజకీయ బాధితులకు భూములివ్వడంలో జాప్యం

మద్రాసు అసెంబ్లీలో సభ్యులవిమర్శ

చెన్నపట్నం, మార్చి 10. మద్రాసు అసెంబ్లీ వారు నేడు స్పీకరు శివషణ్ముగం పిళ్ళైగారి అధ్యక్షతన సెక్రటేరియట్ లో సమావేశమైనపుడు రాజకీయ బాధితులకు భూమి లిచ్చుటలో అధికారులు పాటుపడుతూ మాటుటలేదని అనేకమంది తెలిపిరి సాధ్యమైనంత త్వరితముగా భూము లిచ్చుట ప్రభుత్వ విధానమనియు, ప్రభుత్వ ఆంతర్యమును గ్రహించి అధికారులు సక్రమముగా తమ విధుల నెలవేర్చగలరని తా మాశించుచున్నామని మద్రాస్ ప్రభుత్వ రెవెన్యూమంత్రి కోలహాల్వి సీతారామరెడ్డిగారు ప్రశ్నల కాలంలో జన్నెలకంటి రాఘవయ్యగారు రడిగిన ప్రశ్నపై వచ్చిన ఉపప్రశ్న పంపరకు సమాధానమిచ్చిరి

జన్నెలకంటి రాఘవయ్యగారు తమ ప్రశ్నలో గత మూడు మాసములలో (48 ఆగస్టు నుంచీ) రాజకీయ బాధితులకు ఎంతభూమి ఇవ్వబడెననియు 1946 నుంచి ఎందరు త్యాగులకు ఉద్యోగము లిచ్చిరనియు అప్పటి నుంచి ఎందరిని ఉద్యోగములనుండి తొలగించిరనియు అడిగిరి.

మంత్రి సీతారామ రెడ్డిగారు సమాధానమిచ్చుచూ 8221 57 ఎకరముల భూమి దానమివ్వబడెననియు, 105 మందికి ఉద్యోగము నివ్వబడెననియు 8 మందిని ఉద్యోగములనుండి తర్వాత తొలగించిరనియు చెప్పిరి

వాగప్ప - వారికి భూములిచ్చుటలో ప్రధాన కారణము.

స.- దేశ స్వాతంత్ర్య సమరోద్యమములందు వారుచేసిన త్యాగముల గుర్తించి వందుకు.

పోకర్ సాహెబ్ - వారు దేశ స్వాతంత్ర్య సాధన అనే ఉత్తుంగ తరంగముపై తేలియాడి త్యాగముచేసిరిగాని పరిహారము పొందెదమనే స్వార్థచింతతో చెయ్యలేదు గదా!

స - నిజము అంతే వారు దేశమునకు చేసిన త్యాగమునకు మూల్యముకట్టి ఈ భూమి ఇచ్చుటలేదు. వారు దేశమునకు చేసిన మహత్తర సేవను గుర్తించి ప్రభుత్వము భూదాన మిచ్చుచున్నది. దానిని స్వీకరించుటకు గాని, తిరస్కరించుటకూ గూడా వారు అధికారులు

శ్రీ నీలంసంజీవరెడ్డి వేలకొద్దీ త్యాగులు ఉండగా నూరుమంది ఎకరములు దానమిచ్చితి మనుట కంటే నీరు తుడిచినట్లు కాదా? ఇంత కన్నత్వరగా ఈ కార్యక్రమమును పరిష్కరించుటకు ప్రభుత్వము కృషి చేయలేదా?

స:—ఇప్పుడు ఇంత వరకు జరిగిన పని పరిశోధన ప్రభుత్వమునకూ తెలియును. అయితే హృదయపూర్వకమైన యత్నమును ప్రభుత్వము చేయుచున్నారు. అది కన్నీటి తుడుపుకాదని నేను చెప్పగలను. ప్రభుత్వము వారు గతములో చేసిన యత్నములకన్న తీవ్రతర యత్నములు చేసి సాధ్యమైనంత త్వరలో పని ముగించ యత్నించుచున్నారు.

శ్రీమతి అచంట రుక్మిణమ్మ ప్రభుత్వ ఉద్దేశ్యము మిటలన్నను, ప్రభుత్వోద్యోగులు దరఖాస్తుదారులఎడ పాక్షిణ్య భావములేకుండ ఉన్నారన్న సంగతి మంత్రిగారికి తెలియునా?

స. పర్వతా అట్లుండునని నేను ఒప్పుకొను. అధికారుల మనోభావము ఫట్లున్నను ఈవిషయమై ఆత్రపడుచున్నదని చెప్పగలను. అట్టియెడ ప్రభుత్వోద్యోగులు గూడ ప్రభుత్వ నుకోరదగు మను ఈర్ష్యగలరని ఆశించుచున్నాను.

శ్రీ సుబ్బయ్యర్. ఇటుల కంప్లైయింటు ఎన్ని సందర్భములలో వచ్చినవి?

స. చెప్పుటకు వ్యవధికాలేదు.

శ్రీమతి రుక్మిణమ్మ నేను కొంతమంది దరఖాస్తు పెట్టుకొన్నను నా దరఖాస్తును ప్రభుత్వోద్యోగులు తిరస్కరించి వున్న సందర్భమును మంత్రిగారు అవగతం చేసెదరా?

స. తప్పకుండా ఆ విషయమును విచారించెదను

శ్రీ కన్నప్ప. భూములిచ్చుట కింత ఆలస్యము జరుగుచున్నపుడు భూమికి ప్రత్యామ్నాయముగా రొక్కరూపముగా పథకరీతుల పరిష్కరించరాదా?

స. అందరికీ భూమినిచ్చే పథకం ప్రభుత్వము చూచుచున్నారు అందువల్ల ధనపరిష్కార ప్రమేయము లేనేలేదు.

శ్రీ దిగుమర్తి రామస్వామి ధనరూపముగా పరిష్కరించు విషయము పానభూతితో ఆలోచింతుమని పూర్వ రెవెన్యూ మంత్రి ఇచ్చినహామీ నిప్పటి రెవెన్యూ మంత్రిగారు విస్మరించినారా?

స. పూర్వ రెవెన్యూ మంత్రి అభిప్రాయములకు ఇప్పటి రెవెన్యూమంత్రి అభిప్రాయములకు కొంతవ్యత్యాసమేమిగలదు

శ్రీ మునగాల పట్టాభిరామయ్య ఇంతవరకు భూములివ్వబడిన వారికిముందుయిచ్చుటలో కారణమేమో, ఇవ్వనివారికి అందుకును కారణములేమో విచారించి ఒక పత్రమును ప్రచురించెదరా?

స.- ఈ వ్యవహారము పూర్తిగా సలహా సంఘములకు సంబంధించి ఉంది అట్టి ప్రకటనవల్ల ఎట్టిప్రయోజనము ఉంటెను.

కందస్వామిపిళ్లై.-ప్రభుత్వము ఉత్తర్వు లిచ్చుటలో అనంతమైన జాప్యముచేయుచుండుటవల్ల, అధికారులు ప్రభుత్వ ఉత్తర్వులకు ఎదురుచూచు చున్నామని చెప్పుచుండుట ప్రభుత్వమునకు తెలియునా? ఫలానిచోట చెట్లుఉన్నవనీ ఫలానిచోట రాళ్ళుఉన్నవనీ సాకులు చెప్పి 500 దరఖాస్తులను సేలంజిల్లాలో అట్టేపడవేసి ఉంచుట మంత్రిపుంగవులు చిత్తగించినారా?

స -ప్రత్యేక సందర్భములు ప్రభుత్వదృష్టికి తెచ్చిన విచారించగలము. లేనిచో గౌరవసభ్యులు నాకు వ్రాసినచో విచారించి తగు విధమైన చర్య తీసుకోగలను.

ప్ర —ఆస్తిపాస్తులు ఉన్నవారికే భూములు చూసి ఇస్తున్నారా?

స —ఆస్తిపాస్తుల సమస్య కారణ ప్రభుత్వమువారు రాజకీయ బాధితులకు ఫలాని అని చేసిన నిర్వచనమునకు లోబడినవారికి భూములు ఇవ్వబడుచున్నవి.

శ్రీ నరేశన్.-ఆగూ దేశభక్తులుచేసిన త్యాగములో తరతమములెంచి భూమిని ఇచ్చుచున్నారా?

స -ఇంకు తరతమ భేదములులేవు ఏ విధముగా భూమి ఇవ్వబడునో ఈ సభలో అనేకమార్లు సభ్యులకు ప్రభుత్వమువారు సాకల్యముగా వివరించియే యున్నారు

ప్ర - పస్యాభివృద్ధి క్రింద ఇవ్వబడిన భూములను రాజకీయ బాధితులకు ఇచ్చెదరా?

స- ప్రభుత్వము వారా విషయమును ఆలోచించుచున్నారు. త్వరలోనే ఒక నిర్ణయమునకు గాగలరు వచ్చినవెంటనే కలెక్టర్లకు తెలుప గలరు.

శ్రీ వి ఎం. రామస్వామిమొదల్యారు ఈ భూదానము వారికి బహుమానముగా దనియు వారి త్యాగమును గుర్తించిన చిహ్నమనియూ తెలియునా?

హుసేన్ సాహెబ్.-ఇటుల ప్రభుత్వము స్వచ్ఛందముగా ఇచ్చిన మెహనతుల వల్ల అత్యవసర పరిస్థితు లేర్పడినపుడు తిరిగి వారు త్యాగబుద్ధితో దేశసేవలో పాల్గొనవలెనని సంకల్పము ప్రభుత్వమునకు ఉన్నదా?

స - పతాకార్యము చెయ్యవలసి వచ్చినపుడు, దేశసేవకు అవసరమైనపుడు అట్టి సంకల్పము ఉండటంలో ఆక్షేపణ ఉండవసరము లేదు

ఇస్మయిల్ సాహెబ్ (కాకినాడ) - ఇప్పుడు అధికారములో వున్నపక్షమే భూదానములవల్ల లాభము పొందుచున్నదని ప్రజలలోవున్న అభిప్రాయమును ప్రభుత్వమువా రెరుగుదురా?

స - గౌరవసభ్యులట్లు చెప్పుటలో అర్థము గ్రాహ్యము కాలేదు. ఇది కాంగ్రెసువారి లాభము నిమిత్తమే

డాక్టరు సుబ్రహ్మణ్యం - రామ్నాడు జిల్లాలో చాలాభాగము జమీందారీ భూమి వున్నందున రాజకీయబాధితులకు భూమి లభించుటలేదని మంత్రిగా రెరుగుదురా?

స - ఒక్క రామ్నాడుజిల్లాయేకాదు మరికొన్ని జిల్లాలలోగూడ అట్టి పరిస్థితియే వున్నది ఆ విషయమును ప్రభుత్వమువారు పరిశీలించుచున్నారు.

రజాఖాన్‌గారు - రాజకీయ బాధితులెవరైనా సాగు ప్రారంభించినారా? పస్యాభివృద్ధిక్రింద వారి కృషి యెంతవరకు ఫలించినది?

స - కొందరు స్థిరసాయము అప్పుడే ప్రారంభించినారు. దాని ఫలితము సదోత్పత్తి కాజాలదు

పోకర్ సాహెబ్ -ఇటుల అధికారము నకు వచ్చినవారికి తమపార్టీవారికి ఇట్టిదానములు చేసిన సామ్యమెచ్చుటకైన పృచ్ఛిస్తూ ఉన్నవి?

స- నేను జగత్కథను అంతగా పరిశీలించ లేదు ఎక్కడైనా దీనికి సామ్యము ఉన్నా లేకపోయినా, ఇట్టి సత్కార్యము అపూర్వమైనదా ప్రమాదములేదు.

శ్రీ బి ఎస్ మూర్తి - రాజకీయ బాధితులకు భూములిచ్చుటలో శేషమైన హరిజనుల కిచ్చిన భూములకు లాగుకొనమని హామీనిచ్చెదరా? ఇదివరకు రెవిన్యూ మంత్రిగారు ఇచ్చిన హామీని పునరుద్ఘాటన చేసెదరా?

స - పూర్వ రెవిన్యూ మంత్రిగారు చేసిన హామీలు పాలించెదరట.

శ్రీ సంజీవరెడ్డి - ఘన్లిలీలు వారు దళితజనులలో చేసిన త్యాగమునకు ప్రభుత్వంవారు వారికి విధముగా సత్కరింపవలెనా అని తీవ్రముగా ఆలోచించుచున్నారన్న మాట నిజమా (నవ్వు)

జనాబ్ అన్సారీ - పేదలకిచ్చిన భూమిని తీసుకొని రాజకీయ బాధితులకు ఇవ్వమని చెప్పగలరా?

స- అరి ఒక విధాన, సర్వయత్నమునకు సంబంధించిన సంగతి న్యాయముగా భూమి దున్నకొనుచూ ఆధాని తీసుకొన్నచో అవస్థలు పాలుపడువారు ఉన్నచో వారిని కనికరించుటలేదని కలెక్టర్లకు ఉత్తర్వు లిచ్చితిమి

బి. ఎస్ మూర్తి — హరిజనులకిచ్చిన భూములను లాగుకొన్నమని కథా పంక్ట్రావు గారు హామీ ఇచ్చివున్నారు. ఆ హామీ పాలించవలెనని ఒక ఉత్తర్వును జారీ చేసెదరా?

స — అట్టి సర్వగుంబాటా ఉత్తర్వును జారీచేయ సాధ్యముగానిపని. అక్రమముగ భూములను ఆక్రమించి, తిష్ట వేసుకొని కదలకుండా ఉన్నవారు వారు హరిజనులైనా, పిరిజనులైనా ప్రభుత్వము వారు దాక్షిణ్యము చూపలేదు. ఆయా సందర్భములనుబట్టి మంచిచెడ్డల విచారించి నిర్ణయము జరుగును

ప్ర — ప్రత్యేక సందర్భము లేమైనా ప్రభుత్వమువారికి తెలుపబడినచో తప్పుల సరిదిద్దెదరా?

స — నిజముగా కష్టము నష్టము జరిగిన చోట, అన్యాయము జరిగినచోట, సరిదిద్ది న్యాయము చేయుటకు ప్రభుత్వము తప్పక ఆలోచించగలదు.

ఆర్. సుబ్బయ్యర్ ; పోరంబోకులు దానమివ్వరాదని నిబంధన ఉన్నదా?

స కార్యరీతి కావలెను.

శ్రీ దిగుమర్తి రామస్వామి : అహింసా సమరముతో, రక్తపాత రహితముగా స్వరాజ్యము సంపాదించిన ఆధునిక భారత చరిత్రతో పోటీవచ్చినదీ ప్రపంచ చరిత్రలో ఎక్కడా లేదని తెలియునా?

శ్రీ మునగాల పట్టాభిరామయ్య ప్రభుత్వోద్యోగులు ఈ వ్యవహారములలో చూపుచున్న తామసమునకు, జాప్యమునకు అసమ్మతి తెలుపుటకు ఒక జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు సలహాసంఘ సభ్యత్వమునుండి రాజీనామానిచ్చిన సందర్భము మంత్రిగారికి తెలియునా?

స్పీకరు వేరే ప్రశ్న వెయ్యండి.

ఆలీబేగ్ గారు : వేలకు వేలు ఎకరములు భూములున్న గోపాలరెడ్డి, రెవిన్యూమంత్రిగారలకు గాక సామాన్య రాజకీయబాధితులకు భూమి లిచ్చుటలో ప్రభుత్వము కాంబూలము ఇచ్చుసంగతి ప్రభుత్వము పట్టించుకొనునా?

స్పీకరు దీనికి సమాధానము మంత్రిగారు ఇదివరకే ఇచ్చినారు.

చెరుకు, పొగాకు వుత్పత్తి కంట్రోలు

చెన్నరాజధానిలో చెరుకు పొగాకు సాగులను భాయిదాచేయుటకు ప్రభుత్వము ప్రత్యేకముగ చర్య ఏమీ తీసుకొనలేదు అని శ్రీ పి. కక్కన్ ప్రశ్నకు జవాబిచ్చుచు వ్యవసాయ మంత్రి శ్రీ మానవ మీనన్ తెలిపిరి.

అవుబేగ్ సాహెబ్ : సంవత్సర సంవత్సరమునకూ పొగాకు వుత్పత్తి హెచ్చుచున్నది

మంత్రి: నెమ్మదినగినంత అభివృద్ధి లేదు

ఆలీబేగ్ : కృష్ణాజిల్లాలో వేలకొలది యకరములలో పొగాకు సాగువుచున్నది.

మంత్రి : అక్కడ పంటలను మార్చుచుందురు, ఒక్క పొగాకే వేయరు.

ఆలీబేగ్ - కృష్ణాజిల్లాలో ఇదివరకు వర్జీనియా పొగాకు వేయుట అలవాటులేదు. ఇప్పుడో వేలకొద్ది యకరములు సాగు అవుతున్నది

మంత్రి - కృష్ణాజిల్లా సంగతి నాకు సరిగా తెలియదు. అక్కడ పొగాకుపంట వృద్ధి అయినా ఇతరపంట్ల పంట తగ్గినది

శ్రీ బి ఎస్ మూర్తి - వాణిజ్యపంటలను క్రమేణ తగ్గించుటకు ప్రభుత్వము ఆలోచించునా?

మంత్రి - చెరుకుపంట విరుగుకంటె తగ్గిపోయినది.

ప్ర : చెరుకుకు ఆహారనిలువవున్నదా?

స - వున్నది.

రామస్వామిగౌడు :- తూర్పుగోదావరి జిల్లాలో కాత్తర గెంకు పంచదార ఫ్యాక్టరీలకు పెట్టిన సంగతి ప్రభుత్వం గమనించినదా?

మంత్రి : అయితే అకరమ్మరు నాకు తెలియదు.

ప్ర : ఆహార పంటలకు ప్రోత్సాహించుటకు పొగాకు ధరలను మార్చెదరా?

స ఆహారపంటలకు చెబ్బ తులునంతే విరివిగ పొగాకు సాగు వృద్ధికాలేదు.

కోయంబత్తూరు మిలులో కొల్లలుగా నూలు బేళ్లు

చెన్నపట్నం, మార్చి 10 ఆర్ కుప్పుస్వామి కార్మిక సమాధానముగా పరిశ్రమల మంత్రి 1948 సవత్సరము 19వ తేదిన కోయంబత్తూరు కాటన్ మిల్స్ లిమిటెడ్ లో 2,215 బేళ్ళనూలు ఉన్నమాట నిజమనియు కోయంబుత్తూరు మిల్లులన్నిటిలోనూ ఆనాడే 32,344 బేళ్లు నిల్వ ఉండెననియు, 1008 70 వంతులు ఇతర రాష్ట్రములకు పోవలసినపోకపోవటమే అందుకు కారణమనియు, ఇతరరాష్ట్రముల మిల్లుల స్థితికన్నా మన మిల్లుల స్థితి సంపన్నమైనదైన స్థితిలో లేవనిరి. చేనేత వారికి బాధ లేకుండా నూలు సప్లయి ఏర్పాట్లు జరుపబడెననిరి.

కొరారిగారు — ఆట్టోబరు కోటాలు గూడా మిల్లులనుంచి పోలేదని మంత్రిగారికి తెలియునా?

స — ఆ విషయము తెలుసుకొనుటకు విచారించుచున్నాను. తగు చర్య ప్రభుత్వము తీసుకొనగలదు.

జైళ్లలో మరణములు

సలాంగారికి సమాధానముగా 1947 లో జైళ్ళలో 150 మంది మరణించినది జైళ్ల మంత్రి మాధవమీనన్‌గారు తెలుపుచూ తగిన వైద్యచికిత్స వారికి జరిగినది తెలిపిరి 44 లో 293 గురు, 46 లో 239 మంది, 48 లో 171 మంది మరణించినియూ తెలిపిరి ఉపప్రశ్నలకు సమాధానముగా తాము జైలులో ఉన్నప్పటికన్నా చాలా విధాలుగా ఇపుడు జైళ్ళ పరిస్థితులు మారెననియు ముఖ్యగ ఇప్పుడు మందులు పెట్టాక గ్రహణశక్తి చాలా తగ్గినదనియు, తెలిపిరి. ఖనిపోయినవారు సాధారణ మరణించి రనట పరికాదనిరి. 25 మంది లో 150 మంది మరణము ఏనిష్పత్తిఅనో గౌరవసభ్యులే లెక్కలు కట్టుకోవచ్చునని యు, ఇందులో పెద్ద తెందరో చిన్న తెందరో అడవాతెందరో నిర్ణయించుట కష్టమనియు చెప్పిరి.

పెద్ద యంత్రాగార స్థాపన

కేంద్రప్రభుత్వమువారు నియమించిన కెండో పరిశీలక సంఘమువారు దక్షిణదేశములో యంత్రాగార స్థాపనకు అనువైన స్థలముల పరిశీలించుటకు నేడు వచ్చినదనియు, వారి నివేదిక సమర్పణానంతరము కేంద్రప్రభుత్వము నిర్ణయించుకొనునరనిరి. వారు రామలింగముటకు పోవుట లేదని మంత్రిగారు వాగప్పగారికి చెప్పిరి

పెట్రోలు రిఫైనరీ

దిగుమతి చేయబడిన ముడి పెట్రోలును సంస్కరణ ఫ్యాక్టరీలను ఈ రాష్ట్రములో స్థాపించు విషయమై కేంద్ర ప్రభుత్వము మద్రాసు ప్రభుత్వముతో సంప్రదించలేదు అని మహమ్మద్ అబ్దుల్ సలాం బహదూర్ ప్రశ్నకు జవాబు ఇచ్చుచు పరిశ్రమల మంత్రి శ్రీ హా. సీతారామరెడ్డి గారు చెప్పిరి.

నీలగిరిలో మద్యనిషేధము

నీలగిరి జిల్లాలో కాఫీపళ్ళ కేసరికి తుద్యనిషేధ నియమములకు ప్రభుత్వము సవరణ సంహరించ దలచలేదు అని దీనం అమీరుద్దీన్ ప్రశ్నకు ఫిర్కా అభివృద్ధి మంత్రి సమాధాన మిచ్చిరి.

గ్రామీణ డిస్పెంసరీలు

గ్రామములలోని డిస్పెంసరీలను రాష్ట్రీయ మొనర్చ వలెనని ప్రభుత్వము సంకల్పించలేదు. ఇందువలన ఖర్చు అధికమగును అని మహమ్మద్ అబ్దుల్ సలాం సాహెబ్ బహదూర్ ప్రశ్నకు జవాబిచ్చుచు ఆరోగ్యమంత్రి శ్రీ ఎ. బి. పెట్టిగారు తెలిపిరి

అగ్రరాజ్య చతుష్టయ సమావేశము

లండన్, మార్చి 9. అట్లాంటిక్ సంధిపై సంతకాలు జరుగగానే అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశాన్ని జరుపవలసినదని రష్యా సంయుక్త రాష్ట్రాలను కోరుతుందని సంయుక్త రాష్ట్రాల అధికారులు చెబుతున్నారని వాషింగ్టన్‌నుండి వచ్చిన ఒక వార్త చెబుతున్నది. (గ్లోబ్)

మృత్యుకిరణాల పరిశీలన

లండన్, మార్చి 9 భవిష్యత్తులో జరిగే ఏ కొత్తయుద్ధంలోనైనా మృత్యుకిరణాలు ఉపయోగించబడతాయి. బ్రిటిష్ నౌకాసైన్యం ఈ కిరణాలకు ఇంగ్లీషు ఛానెల్‌లో ఒక ఖాళీనౌకపై ప్రయోగించి, పరీక్ష చేస్తుంది.

ఈ ప్రయోగకర్త "అగ్నిధూపాల" లో ఒక్క ప్రాణి కూడా ఉండదు. కాని కిరణాల ప్రభావాన్ని పరీక్షించే యత్రాలు మాత్రం ఉంటాయి. కొన్ని యత్రాలు నౌకాసైన్యమంతటా రక్షణ సాధనాల ఉపయోగాన్ని చెబుతాయి.

అణ్వస్త్రం విషయములోనే కిరణాలే ఆ నౌకపై ప్రయోగించబడతాయి. ఆ కిరణాలు ఉత్పత్తిచేయడానికి అణ్వస్త్రం అవసరంలేదు.

ఈ కిరణాలు సుప్రీతికమైనవి మానవ కరకుమానవులకు అపాయకరమే, కొన్ని సంవత్సరాలలో వారినిపంపగలనని అమెరికా జరిపిన పరిశోధనలనుబట్టి తెలుస్తున్నది వీటిని గామాకిరణాలని పిలుస్తున్నారు.

బ్రిటిష్ నౌకాసైన్యం కొలది నూతనాలలో కడుకిరణములను అమర్చుగంది (గ్లోబ్)



Three ladies Watches
ALL TRUMPS

(a) పట్టెపు స్త్రీల కిళ్ళ" వాటర్ ప్రూఫ్ రిస్టువాచి స్టెయిన్ లెస్ స్టీల్ లూమినస్ డయల్. Ord Secs 15 రాళ్లు లిర్ మూ పెంటు

రు. 180

(b) పట్టెపు స్త్రీల రిస్టువాచి స్టెయిన్ లెస్ స్టీల్ కూమన్ కేసు 15 రాళ్ళు లివర్ మూ పెంటు

రు. 150

(c) అల్ట్రా ... స్త్రీల రిస్టువాచి ... అందమైన వెండి కేసు కూడా ... బ్లాక్ గ్లాస్ 15 రాళ్ల లివర్. Ord Secs.

రు. 85



P. ORR & SONS. LTD., MADRAS.

ఇప్పుడు 6 వ వారం నడుచుచున్నది.

రాజముక్తి

నటించినది —ఎం. కె టి భాగవతార్, భానుమతి, ఆ

వెల్లింగ్‌టన్ (మద్రాసు)

తిప్పకుంట మూడుండి.

నిత్యము 3 ఆటలు —॥ 2-45, ॥ 6-15, ॥ 9-45 గంటలకు

మంగళవారము వారిష్టశేలప్ప

15-2-49 నుండి మద్రాసు, గ్రోర్ టాకీసులో పడుదెంచు

ది ఇండియన్ బ్యాంకు లిమిటెడ్.

మదరాసు.

అనుమతిపొందిన మూలధనము ..	రు. 1,00,00,000
చందావేసిన మూలధనము ...	రు. 72,00,000
పిలువబడి చెల్లించబడిన మూలధనము	రు. 53,00,000
రిజర్వుఫండ్ ...	రు. 62,00,000

మా హెడ్ ఆఫీసులోను, మద్రాస్ రాష్ట్రములోని బ్రాంచీలలోను మొదలు ఆరుమాసాలవరకు రు. 10,000/-కు అంతకుపై మొత్తములకు ఈ క్రింది కడీలేట్లకు ఇప్పుడు డిపాజిట్లు తీసుకొనబడును.

3 మాసాలకు సం॥నకు 2¼% చొప్పున
4,5 మాసాలకు సం॥నకు 2½% చొప్పున
6 మాసాలకు సం॥నకు 2¾% చొప్పున

అట్టి డిపాజిట్లు 1949 సం॥రం సెప్టెంబరు 30 తేది తర్వాత నిలువయుంచబడవు

(బోర్డువారి అనుమతిని)

యస్. గోపాలఅయ్యర్.
సెక్రటరీ



ఈ గుర్రము మాట్లాడకల్గితే--

అది తుర్రమునిడిచి దిగుమ్ము ఒక ప్రశ్న అడుగుతుంది న్యాయపైవకాలంలో గుర్రపు పందెములవల్ల విశ్వర్యవంతులయ్యే జనులు యెంతమంది ఉన్నారని మీకు తెలుసు?- లేదు! ఏ బయ్యిలో ఎంత ఇందుకు కారణము స్పష్టము గానే వారికంటె నష్టపోయేవారే లెక్కకంటె లేకపోయినట్లైతే లాట్టరీ, తుర్యగద్దలూ, గుర్రపుపందాల వృత్తిగుండ్రకు కొన్ని కాలడి యుల్లావస్తుంది ఇంత కంటెను గొప్పదేమను ఏమిటంటే, గెల్చిన వారుకూడా తమ గెలుపుపాముకు నిర్లక్ష్యముగా ఖర్చుపెట్టే స్వల్ప శలవాకాటచేత, ఓడిపోయిన వారికంటే యెంతమాత్రము తుంచిలో విషముగా వారుండరు. పందెముల విషయములో మీ విషయము మెంత వారసమో స్పష్టమేమ న్యాయాలాల విషయములో కూడా అంతేవా స్పష్టమైన విషయము కేసు. కనుక మీరు విశేషకంతులైతే మీపాడు, నిల్వాదాయములకు స్వల్ప ముగైనను పరిశ్రద్ధపెడితే మీ లాభకారకమగును, భద్రముగను విధముగా ఏలకట్టి తేలుగా రాదు!

ఇమవల్ పిలింగు పర్టిఫికెట్టైన మీ పొదుపు పెట్టుకి మీరు పిలిచి ఎదు, ఏరు, పక్కనుండుపరకర్వరాల తీరతులలో తిరుగుకుంటే ఇది పక్షపర్యమైన పిర్యుక్తు పిలిచి దరమువగా 8½%, 8¼%, 6 1/8% వడ్డీ మీకు వస్తుంది.

ఇతర గవర్నమెంటు సెక్యూరిటీలలోను, పోస్టు ఆఫీసు అండ్ పిలింగు బ్యాంకు అకౌంటులలోను, పిలింగు పిలింగు పవాకార పంథాలలోనూ కూడా మీ పొదుపుకు వడ్డీ కలుగుతుంది

రేపటికిగాను నేడే సొమ్ము నిల్వచేసుకోండి
నిల్వచేసినదంతా వివేకముతో వడ్డీకివేసుకోండి

ఇండియా గవర్నమెంటు, పైనాన్సు మినిస్ట్రీవారి ప్రకటన.

క్రిమినల్ చట్ట సవరణ బిల్లు

రెండు శతాబ్దాలుగా యూరోపియన్లకు గల ప్రత్యేక హక్కులు రద్దు

న్యూఢిల్లీ, మార్చి 10 ప్రస్తుతం అమలులోనున్న భారతీయ క్రిమినల్ చట్టంలో యూరోపియన్లకు అమెరికన్లకు కొన్ని విషయములలో ప్రత్యేకత చూపబడుచున్నది. భారతీయులకు భారతీయేతరులకు మధ్య చూపబడుచున్న ఈ వ్యత్యాసములను తొలగించుటకు హోం శాఖామంత్రి కిద్వాయ్ పటేలు శాసనసభలో నేడు బిల్లును ప్రతిపాదించెను "యూరోపీయుల కేంద్రీకృతులు చట్టమును రద్దుచేసి దేశాంతర చేసే యూరోపియన్లకు యూరోపీయేతరులకు సమానత చూపుతున్న విచక్షణ కూడా తొలగించడమగును.

కామన్వెల్త్ ప్రధానుల సభ నిర్ణయాలు

పార్లమెంట్ లో ప్రశ్నలకు ప్రధానమంత్రి నెహ్రూ జవాబు

న్యూఢిల్లీ, మార్చి 9 పార్లమెంటులో నేడు ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ హౌస్ ఆఫ్ కామన్స్ గారు చేసిన ప్రశ్నలకు సమాధానముగా ఇట్లు చెప్పిరి -

లండన్‌లో అధికారిక ప్రధానమంత్రుల సమావేశంలో జరిగిన చర్చలను బైటపెట్టుటకు వీలులేదు. సమావేశములో చర్చకు వచ్చిన వివిధ విషయముల గురించి బ్రిటిష్ ప్రభుత్వం తన దృక్పథమును ఎల్లడించినది. అంతేగాని ఏ విషయంమీద ఎవరూ ఫలానా పద్ధతికి కట్టుబడి ఉండవలసినదానం చెయ్యలేదు.

ఆసక్తి విషయములపై సభ్యుల ఏకాభిప్రాయములను వ్యక్తపరచిరి. కొన్ని విషయములలో అభిప్రాయ వైవిధ్యము వ్యక్తమయ్యెను" అన్యోన్య రక్షణ పొయుపడెదమని కామన్వెల్త్ దేశాలు ఒప్పందం పడినవని క్రిప్పుగాని, అలెగ్జాండరుగాని ప్రకటనచేయుండలేదనీ, అట్లు చేసి ఉన్నచో అది తనకూ ఆశ్చర్య జనకమేనని నెహ్రూ చెప్పెను.

అంబేద్కర్ గారి తిరస్కృత స్టీఫన్ మంత్రి సత్యనారాయణసింహ మరొక ప్రశ్నకు ఇట్లు జవాబిచ్చెను.

ప్రభుత్వం నూతన రాజ్యాంగంకింద ఎన్నికలు జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నది. మద్రాసు, బొంబాయి, అస్సాంలలో వోటర్ల జాబితాలు ఇదివరకే మార్చబడినవి అని ఇప్పుడు అచ్చు వేయబడుచున్నవి అచ్చుఅయినతర్వాత ఈ జాబితాలను పరిశీలించి వేయవలసిన మార్పు చేర్పులన్నీ కనుగొని, పట్టికకు ఒక అనుబంధమును ప్రకటించవలసియున్నది. మద్రాసు మేయర్ పదవి ఎన్నికలు జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

అండమాన్ దీవులలో రక్షణాశ్రయ నిర్మాణం

బల్దేవ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 10 అండమాన్ దీవులను నౌకా, స్థావరముగా గాని, లేక సైనిక స్థావరముగా గాని ప్రభుత్వం అభివృద్ధిచేయదలచినదా అను ప్రశ్నకు సమాధానమిచ్చుట క్షేమకరముగాదని, రక్షణశాఖ మంత్రి బల్‌దేవ్‌సింగ్ నేడు పార్లమెంటులో చెప్పెను.

ప్రకటించవలసిన అంతేకాని మరొక కొత్త పట్టిక ముద్రించవలదు దీనివలన కాదనీ, భద్రత నియోజక వర్గములను ఏర్పాటు చేసినపని ఇంకా ప్రారంభం కాలేదు ఈ విషయమై తొలి దర్యాప్తును ప్రారంభించవలసిందని వివిధ రాష్ట్ర సంస్థాన ప్రభుత్వములకు ఆదేశించడమైంది"

ట్రూమన్‌తో మౌలటోవ్ సమావేశమా?

లండన్, మార్చి 8 న్యూస్ క్రానికల్ ప్రత్యేక ప్రతినిధిగా తాను ట్రూమన్ అధ్యక్షుని కలుస్తానని మౌలటోవ్ గారు సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వానికి సూచించవచ్చునని వచ్చిన వార్తలు లండన్‌లోనివారు ఈరోజున అపూర్వంతో అందుకున్నారు. ఈ వార్తలు ఆస్ట్రియానుండి వస్తున్నాయి వాషింగ్టన్ అభిప్రాయం తెలుసుకొనడానికై ఇటువంటి పరామర్శను నేలాలనుండి ఈ వార్తలు పంపించుటకు యుండవచ్చునని ఇక్కడి రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు

అయితే ఈ వార్తలన్నీ సహజంగానే ఊహామాత్రంగానే ఉన్నాయి విదేశాంగమంత్రి స్థానంకంటే మౌలటోవ్ గారు మర్చబడినందు పాశ్చాత్యదేశాలయెడ సోవియట్ అనుసరిస్తున్న వ్యతిరేక విధానంలో మార్పు కలగడానికి అనుకూలంగా లేదనే పశ్చిమదేశాల అభిప్రాయానికి ఈ వార్తలు విరుద్ధంగా ఉన్నాయి. గ్లోబ్

కీ॥ శే॥ మేజరుజనరలు

లోకనాథంగారు

మదరాసు, మార్చి 9 అజాతు హిందు ప్రభుత్వంలో అండమాన్లు నికోబారుదీవుల కమిషనరుగా నుండిన, సుభాషబోసు సైన్యంలో పెద్దయగు మేజరు జనరలు ఎ. డి. లోకనాథంగారు, నేడుదయం జనరలు ఆస్పత్రిలో చనిపోయిరి వీరి వయస్సు 60

విశాఖపట్నానికి రాష్ట్రపతి ప్రయాణం

న్యూఢిల్లీ, మార్చి 11 రాష్ట్రపతి — పట్టాభి సీతారామయ్య పంతులుగారు రేపు (మార్చి 11 న) మానంలో విశాఖపట్నం బయలుదేరి వస్తున్నారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం ఇచ్చే గౌరవ డాక్టరేట్ బిరుదును స్వీకరించి, తిరుగు ప్రయాణంలో వారంరోజులపాటు పర్యటన చేస్తారు.

ఉభయ విశాఖ వ్యవసాయ మహాసభ

చికాకోల్, మార్చి 1 ఉభయవిశాఖ జిల్లాల వ్యవసాయమహాసభ లోగడ ప్రకటించిన తేదీకంటే యీసారి 15 న చికాకోల్‌లో జరుగును రాష్ట్రపతి డా॥ పట్టాభి సీతారామయ్య పంతులుగారు మహాసభను ప్రారంభించెదరు అని ఆహ్వాన సంఘ కార్యదర్శి వ్రాసిరి

గాంధీగ్రామసౌభాగ్యఆశ్రమ ప్రారంభోత్సవం

పట్టాభిగారిచే జరుపబడును

విజయనగరం, మార్చి 9 గాంధీ గ్రామసౌభాగ్యఆశ్రమం ప్రారంభోత్సవం యీనెల 13, తేదీ ఎదియాప్నం 4 గం. 30 ని రాష్ట్రపతి డా॥ పట్టాభి సీతారామయ్య పంతులుగారిచే జరుపబడును అని ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ పసుమర్తి వీరభద్రస్వామి (ఎం ఎల్. సి) గారు వ్రాసిరి

అజంతాకు నెహ్రూ ప్రయాణం ఆగిపోయింది

హైదరాబాద్, మార్చి 9 అజంతా, యెల్లోరా గుహలను దర్శించుటకై మార్చి 11 న తేదీన బొంగాబాద్ రావలెనని పండిత నెహ్రూ వేసుకున్న ప్రయాణం ఆగిపోయినదని నేడు అధికారరీత్యా ప్రకటించబడినది పండిత నెహ్రూతోపాటు కాంటెస్ మౌంట్‌బాటన్ ఆమె కుమార్తె పామేలా, అజంతాకు వెళ్ళవుండేవారు.

ఢిల్లీ యుద్ధనౌఖ

న్యూఢిల్లీ, మార్చి 10 ఇటీవల బ్రిటన్ వద్ద భారత ప్రభుత్వం కొన్న ఢిల్లీ యుద్ధనౌక (క్రూయిజర్ అకిలెస్) ఖరీదు 98 లక్షల 20 వేలని, యీ మొత్తం స్టర్లింగ్ బాకీలో చెల్లు చేయబడినదని ఆర్థికమంత్రి జాన్ మత్తయ్ నేడు పార్లమెంట్‌లో ఎల్లడించెను ఈ యుద్ధనౌక వయస్సు సుమారు 17 సంవత్సరములుండునని, యిది 1933 లో నిర్మింపబడినదని, మత్తయ్ తెలిపెను.

ఢిల్లీలో వేరే భారత సుప్రీంకోర్టు స్థాపన

న్యూఢిల్లీ, మార్చి 10 భారత సుప్రీంకోర్టును ఢిల్లీలోనే నెలకొల్పుటకు భారత ప్రభుత్వం తుది నిశ్చయం చేసినట్లు తెలుస్తున్నది సుప్రీంకోర్టును పెట్టుటకు తన భవనం ఢిల్లీలో లేనందున ఏమాత్రమూ ఆలస్యం జరగకుండా కొత్తభవనాన్ని నిర్మించుటకు పూను కోబడినట్లు తెలుస్తున్నది ఢిల్లీ-మథురా రోడ్డు మీద రైల్వే స్టేషనుకు సమీపంలో గానీ, లేక పాత ఢిల్లీలో గానీ భవనాన్ని నిర్మించుటకై ఆలోచనలు జరుగుతున్నవి.

విదేశ యాత్రికులు

భారతదేశానికి విదేశయాత్రికులను ఎక్కువగా ఆకర్షించుటకుగాను యాత్రికుల ప్రయాణ సౌకర్యాల విషయంలో సూచించుటకై ఏర్పరచబడిన టూరిస్ట్ ట్రాఫిక్ ఎడ్వయిజరీ కమిటీ నిన్న ఇక్కడ సమావేశమై ప్రభుత్వానికి ఈకింది సూచనలను ఏకగ్రీవంగా చేసినది. (1) రైళ్ళలో మద్యపానీయాలు సప్లయిచేసే విషయంలో విధించబడిన నియమాలను సడలించవలెను (2) రైళ్ళలో పాశ్చాత్య పద్ధతిలో ఉంటే భోజనపు బళ్ళను, ఫలహారపు బళ్ళను తీయవలెను.

గాంధీ హత్యకేసు ముద్దాయిల అపీలువిచారణ

సిమ్లా, మార్చి 10 గాంధి హత్యకేసులో శిక్షవిధించబడిన నాథూరాం గోడ్సే మరి ఆరుగురి అపీలు విచారణ మార్చి 21వంటి ఆరంభం అగునని శాస్త్రీకంగా నిర్ణయింపబడింది

కౌంటన్‌కు సన్‌ఫో ప్రయాణం

నాంకింగ్, మార్చి 10 రాజీనామా ఇచ్చిన చైనా ప్రధాన మంత్రి డా॥ సన్‌ఫో తొడ్డి రోజుల్లో కౌంటన్‌కు తిరిగి వచ్చి నూతన మంత్రివర్గమునకు అధికారమును అప్పగించి పెట్టుటకు సన్నాహములు పూర్తిచేయును. డా॥ సున్‌ఫో కౌంటకాటన్‌కు ఉప ప్రధాని ఫూటేచెన్ హోంమంత్రి వాంగ్‌లాన్‌కూడా వస్తుంది.

మేమ్యోకరెన్ల కైవసం

మాండలేవద్ద బర్మా సేనల వెనుకంజ

బర్మా అంతర్యుద్ధ తీవ్రత

రంగూన్, మార్చి 10. మాండలేకు సమీపంలోనున్న బర్మా ప్రభుత్వ సేనల స్థావరం మెమ్యోనోను కరేన్ విప్లవకారులు ఆక్రమించు కున్నారనీ, మండలేకు ఒక్కటైలు దూరంలో ప్రస్తుతం పోరాటం జరుగుతున్నదనీ నేటి రాత్రివలదిన అధికార ప్రకటన తెలియజేస్తున్నది. మెయ్‌మ్యోనూ, ఆ సమీపంలోనున్న అనిసాకన్ బిమానాశ్రయాన్ని వదిలిపెట్టి ప్రభుత్వ సేనలు దక్షిణంగా తిరోగమించినవని ఆ ప్రకటన తెలుపుతున్నది మాండలేపై దక్షిణంగా 17 మైళ్ల దూరంలో ఉన్న ద్విటింగ్ దగ్గర కరేన్‌లు మైనికదళాన్ని కలవాలని తేము చుట్టుముట్టామని ప్రభుత్వం ఆ ప్రకటనలో ప్రకటించుకున్నది

మెయ్‌మ్యోనుండి బ్రిటిష్ సైనిక సంఘపు వ్యక్తులు, పౌరులు, ఇతర దేశాల పౌరులు ఖాళీ చేసి రంగూన్‌కు రావటం ప్రారంభించిరి అంతర్యుద్ధం జరుగుతున్న ఇతర ప్రాంతాలలో ఉన్న భారతీయులకు భద్రత నిమిత్తం మెయ్‌మ్యోలో చేర్చటం జరిగినది అదిగాక అక్కడ చేర్చబడిన భారతీయులు దాదాపు 9 వేలు ఉంటారు. వీరిని ఇప్పుడు అక్కడి నుండి ఖాళీ చేయాలని భారతరాయబారి కార్యాలయం తలపెట్టలేదు.

ప్రభుత్వ సైనికులు రంగూన్‌కు 300 మైళ్ల దూరమునున్న ముఖ్య రైల్వే జంక్షనగు థాజీని తిరిగి కైవసము చేసికొనిరి ఉత్తర బర్మాయందలి తిరుగుబాటుదారులు సేనలు దక్షిణ బర్మాయందలి వారి ప్రధాన స్థావరమునుండి వేరుచేయబడిరి. రంగూన్‌కు 90 మైళ్ల దూరమున నున్న పిగోంటా జిల్లా కమ్యూనిస్టులు రైల్వే స్టేషను పోలీసు స్టేషనును నాశము చేసిరని వార్త వచ్చినది.

మాండలే యుద్ధ ప్రాంతము నందలి పర్వతారోహ్య క్రమమును మెమ్యోకంటే 15 బ్రిటిష్ స్త్రీలు, 24 పిల్లలు నేడు విమానములో రంగూన్‌కు పంపివేయబడిరి. బ్రిటిష్ సివిలియనులను అచ్చటనుండి పంపివేయు పని త్వరలో ప్రారంభమగునని వారిని పంపివేయుచున్నామని చెప్పుచున్న ఉద్యోగియొకడు చెప్పెను.

క్రొత్త రేషను కార్డులు

మదరాసు సిటీ రేషనింగు ఆఫీసరు యిట్లు ప్రకటించుచున్నారు —

1949 ఏప్రిలు 1 నుండి 1950 మార్చి ఆఖరు వరకు క్రొత్త రేషను కార్డులు మార్చి 11 నుండి 24 లోగా అందజేయబడును. 25 తే నుండి చిల్లర దుకాణాలలో వాటి రిజిస్ట్రేషను జరుగును. క్రొత్త కార్డులు చిల్లర దుకాణదారులకు మార్చి ఆఖరు వారంలో యిచ్చివేయాలి

ఇంటికి చేరువగానుండు చిల్లర రేషను దుకాణమునందే యీసారి రిజిస్టరు చేసుకోవాలి పేరుకు తోడుగా దుకాణంలో రిజిస్టరయినా సరే, ఇప్పుడు మార్చులో వచ్చు రేషను దుకాణాల పర్మిట్లు సెంబరులో తెలుసుకొని 1 ఎ పర్మిట్లు కార్డు 1. ఎ పర్మిట్లు, దుకాణంలోనే రిజిస్టరు చేయాలి కాని 1. బి పర్మిట్లు దుకాణానికి పోరాదు రైల్వేపాలులు, యితర ఆఫీసులకు కలిగియున్న దుకాణములందు రిజిస్టరయిన కార్డులు, యీసారి కూడ అక్కడనే రిజిస్టరు చేయవచ్చును. ఇల్లు మారడంవల్ల యితర కారణాలవల్ల, 25 తేదీలోగా క్రొత్త కార్డు లందనివారు, 25 నుండి పర్మిట్లు ఆఫీసులకు పోయి తమ కార్డులు తీసుకోవచ్చును

ఫిల్ముచూచేవారి సంఘం

మదరాసులో ఫిల్ములు ప్రేక్షకుల సంఘం ప్రథమ వార్షికసభ బుధవారం రాజాజీహాలులో జరిగినపుడు, మంత్రి భక్తవత్సలంగారు, హిందీఫిల్ములు ఎక్కువగ ప్రదర్శించి రాష్ట్రభాషాజ్ఞానాన్ని ఎక్కువచేయాలని సూచించిరి ఇటీవల అరవఫిల్ములు మంచివి తయారగుచున్నవనిరి అవినీతి దృశ్యాలు తొలగించాలనిరి సంఘాధ్యక్షులు వి. సి గోపాలరత్నం గారు, తమసంఘాన్ని ప్రభుత్వం వారు గుర్తించాలనియు, ఫిల్ము సెంసారుబోర్డులో ప్రాతినిధ్యం యివ్వాలనియు, సినిమా శాలలలో పొగత్రాగుట నిషేధించాలనియు సూచించిరి.

ఉద్యోగవార్తలు

మదరాసు, మార్చి 10 శ్రీ హెచ్. రామారావు శాస్త్రి లిక్కుగ దక్షిణకనరా జిల్లా విద్యాధికారిగ నియమించబడిరి

డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు శ్రీ డి. రాజగోపాలాచార్య గుంటూరు (నార్త్) శ్రీ యం వాసేశ్వరరావు గుంటూరు (సౌత్) డి ఇ లుగ నియమించబడిరి.

రైల్వేసమ్మెసందర్భంలో అరెస్టులు

రాష్ట్ర అసెంబ్లీలో ప్రశ్నలు

చెన్నపట్నం మార్చి 10 మద్రాసు అసెంబ్లీలో నేడు అబ్దుల్ సలాంగారికి సమాధానముగా పారిశ్రామికమంత్రి హోలహార్వి సీతారామరెడ్డిగారు, రైల్వేసమ్మె వచ్చినవలో రాష్ట్రాలపరిస్థితిలోవచ్చు అటంకములను ప్రభుత్వమువారు గమనించినారనియు ఎన్. ఐ. ఆర్ లో జరిగిన అరెస్టులు కేంద్రప్రభుత్వ ప్రేరణవల్ల జరిగినవనుట సత్యమేనా అనియు పరిస్థితులను అదుపులో వుంచుటకు రాష్ట్ర ప్రభుత్వమే చేసెననియు చెప్పిరి

జనాబ్ అన్సారి :- మేము కమ్యూనిస్టులమకాము మెజారిటీ అన్నమా ప్రభుత్వము అయినవారినీ, కానివారినీ పోలీసులు అరెస్టుచేయుచున్నదాని కేమందురు?

స :- పోలీసులు యుక్తాయుక్తము లెరుంగక అరెస్టు చేసెదరన్న ప్రభుత్వము వారు మోదిపరు. ఒక్కమనిషిని అన్యాయముగా అరెస్టు చేశారని గౌరవసభ్యుడు చూపించిన బాగుండి ఉండును సంఘ శ్రేయస్సును ఎంచిచేసే పోలీసులు అరెస్టులు చేసెదరు గాని దురాశతో చెయ్యరు

శ్రీ నాగప్ప - సైర్లు సక్రమముగా నడుచుటకు ప్రభుత్వము యేమి చర్యలు తీసుకున్నారు?

స - సాధ్యమైన అన్ని చర్యలు తీసుకొన్నారు.

శ్రీ రాజమన్నార్ - పని తిన్నగా చేసెదమని ప్రధానికి ఒకరాయబార వర్గము వారు యిచ్చినమా వారిని అరెస్టుచేయుటలో ప్రభుత్వ తాత్పర్యమేమి?

స. - మా మీ యిచ్చినంత మాత్రమున చాలదు. అది పరుద్దేశ పూర్వకమైనదీ కానిదీ నిర్ధారించుకోవలసినబాధ్యత ప్రభుత్వముపైన వున్నది. అనిర్ధారణపై చర్య తీసుకోబడెను

కోసల్రాం - ఎవరో కొందరు దుర్వర్తనులైన కమ్యూనిస్టుల దుశ్చేష్టలకు ప్రజలందరిని సామూహికముగా జరిమానాలతో బాధించుట న్యాయమా?

అధ్యక్షులు - ప్రత్యేక ప్రశ్న వేయండి

రజాఖాన్‌గారు - సమ్మె జరగకపోతే అనుమానంపై అరెస్టు చేసినవారిని కొంతకాలమైనా ప్రభుత్వమువారు వదలి పెట్టెదరా?

స:- వారిని నిర్బంధములో ఇక ఉంచవలసరంలేదు అని ప్రభుత్వము తీర్మానించుకొన్న మరుక్షణం నుంచీ వారిని బైటలో ఉంచరు.

మతీన్ - ఇప్పుడున్న శాంతి గాలి వీచకు ముందుఉన్న ప్రశాంతి అని సురుస్వామిగారు తెలిపిరి దాన్ని మంత్రిగారు గమనించారా?

ఉ -అది ఒకవ్యక్తిగత అభిప్రాయము.

పనివారి తగాదాలో మధ్యవర్తి పరిష్కారం

చెన్నపట్నము, మార్చి 10 బస్సు కార్మికుల వేతనాల సందర్భమున మధ్యవర్తిసంఘ పరిష్కారము అశాస్త్రీయమని మద్రాసు హైకోర్టువారు రిచ్చిన తీర్పుపైన శాసనము తెచ్చుటకు ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారనియు, ఈ సందర్భమున కేంద్రప్రభుత్వ సలహాకు ప్రభుత్వమువారు అడిగిరనియు, తమ పరిష్కారము జరుగనిచో మార్చి 15 న చాలా కార్మిక సంఘములు లాంఛన పూర్వక సమ్మెను సాగించునని ప్రభుత్వమునకు తెలియునని యు మద్రాసు ప్రభుత్వ పారిశ్రామిక మంత్రి హోలహార్వి సీతారామ రెడ్డిగారు నేడు మద్రాసు అసెంబ్లీ ప్రశ్నల కాలమున సలాంగా రడిగిన అల్పవ్యవధి ప్రశ్నకు సమాధానముగా చెప్పిరి

జనాబ్ అన్సారి. ప్రభుత్వమువారు మధ్యవర్తి, పరిష్కారముల తుచ తప్పకుండా అమలుచేయుటకు ఏమిచేయుచున్నారు?

స. సమ్మెలు లేకుండా శాంతి సౌభాగ్యము రాష్ట్రమంతటా నెలయుటకు తగు శాసనమును తెచ్చుటకు ప్రభుత్వమువారు యత్నించుచున్నారు. హైకోర్టు వారు మధ్యవర్తి పరిష్కారము అశాస్త్రీయమని చెప్పరాదా? ఆ పరిష్కారమును అమలు జరుపుటకు తగు అధికారమును తీసుకొనుచూ ప్రభుత్వము ఒక శాసనము చెయ్యనున్నారు.

శ్రీ కాశీరావు పరిష్కారమును కార్మికులు పాటించనిసందర్భములు ఎన్ని?

స. ప్రత్యేక ప్రశ్న అడగండి

శ్రీ వి. ఎస్ మూర్తి. ఎందరు పారిశ్రామికులు మధ్యవర్తి పరిష్కారమును మన్నించలేదు?

స వ్యవధి

శ్రీ రాజమన్నార్ రెడ్డి. ఈ శాసనము నమలు తెచ్చుటకు శీఘ్ర కార్యక్రమమును అవలంబింతురా?

స గౌరవ సభ్యులు రగంలతర్వాత కూర్చొనుటకు ఇష్టపడితే ఈ సమావేశము లోనే ఆ వ్యవహారమును ముగించుటకు మా కభ్యంతరములేదు

ప్ర పరిష్కారము ఇచ్చుటకు పూర్వము యజమానుల కార్మికుల సమ్మతి తీసుకోవాలి?

స మామూలుగా సమాధాన మార్గము ఉన్నది అది విఫలమైనపుడు మధ్యవర్తి పరిష్కార మార్గము అవలంబింతురు.

పారిశ్రామిక తగవుల చట్టం

పారిశ్రామిక తగవుల పరిష్కార చట్టమును మదరాసు ప్రభుత్వమువారు ప్రకటించిరి కారణోద్దేశము లందు యిట్లు తెలుపబడెను

ప్రభుత్వం వారు 1947 పారిశ్రామిక తగవుల చట్టం ప్రకారం నియమించిన తగవుల పరిష్కర్త (ఇండస్ట్రియలు ట్రిబ్యునలు) ఎదుట పార్టీలు ప్రభుత్వవారికి తెలుపంది, ఏవిషయమునిచారణకు తీసికొనరనియు, భావితగవులను కూడ ఆ పరిష్కర్త విచారింపకుండ నియమించ వలసియుండదనియు, 10 సెక్షను అటువంటి అధికారం యిచ్చుట లేదనియు, ఒక కేసులో మదరాసు హైకోర్టువారు తీర్పుచెప్పిరి ఇదివరకే పరిష్కర్త ఎదుటకుంచిన కేసులో కూడ యిట్టి ఆక్షేపణ రావచ్చును. ప్రభుత్వం వారొకసారి పరిష్కర్తను ఒకచోట నియమించిన పిదప, అటువంటి పరిశ్రమలన్నింటి తగవులు అతను ప్రభుత్వంవారి ప్రేరేపణ లేకుండానే విచారించుటకు అధికారమిచ్చుట అవసరమని తోచెను.

ఆచట్టం షెడ్యూలులో పేర్కొనిన పరిశ్రమలను మాత్రమే ప్రజోపయోగ సంస్థలుగా ప్రకటించాలని 2 (4) సెక్షనులో నియమం గలదు ఆ నియమాన్ని సడలించుట అవసరమని తోచెను. మార్పుతో చట్టము ఈ మార్పులకు తెచ్చిపెట్టెను.

కార్మిక సలహాసంఘం

మదరాసు ప్రభుత్వంవారు నియమించిన రాష్ట్రీయ కార్మిక సలహా సంఘం ప్రథమ సమావేశము బుధవారంనాడు మంత్రిగారు॥ సీతారామరెడ్డిగారి అధ్యక్షతన ప్రథమసారి సమావేశమయినది. ఇండియా ప్రభుత్వంవారు నియమించిన విచారణసంఘం పరిశ్రమలందు లాభాలుకూడా కార్మికులకు కొద్దిగా పంచాలని చేసిన సూచనను యీ కమిటీవారు చర్చించి, అది పాక్షికంకానియు, సూచన యింతో విస్పష్టంగా సూచ్యాలనియు సభ్యులభిప్రాయపడిరి యజమానులు పనివారిని తీసివేసినపుడు, ఎన్నిసంవత్సరాలు పనిచేసినో అన్ని నెలజీతం ఉచితంగా యిచ్చిపంపవాలనియు, అందుండి ప్రావిడెంటుఫండు యిచ్చింది మినహాయించ వచ్చునని యు, సభ్యులు సూచించిరి

చర్చలఫలితంగా, కొన్ని నిశ్చయమయిన నిర్ణయాలు జరిగినవి. ప్రభుత్వంవారు యిక ముందు కార్మికసమస్యలను పరిష్కరించుటకు, వాటిని గమనింపగలరని తెలియుచున్నది.

పారిశ్రామిక తగాదా

మదరాసు, మార్చి 10: ఆడయార్ సినీ లేబరేటరి మేనేజ్‌మెంటుకు కార్మికులకు మధ్య కొంతమందిని బర్తరపు చేయుటలన వీర్పడిన తగాదా పరిష్కారము నిమిత్తము పారిశ్రామిక ట్రిబ్యునలుకు రిఫరు చేయబడినది.

సమ్మెకట్టిన ప్రభుత్వోద్యోగుల శిక్షలు

మదరాసు, మార్చి 10 1947 డిశంబరులో సమ్మెకట్టిన ప్రభుత్వ జనరల్ పెడ్ ఉద్యోగుల శిక్షలు మార్చి 28-2-47 తేదీ ఉత్తరువు సరిచేయుచు ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించిరి —

ట్రెజరీ, మేజిస్ట్రేటు పని పూచీగల శాస్త్రిగార్లు, డిప్టీ శాస్త్రిగార్లు సబుమేజిస్ట్రేటులు, సబురిజిస్ట్రారులు, సమ్మెచేసిన వారు వేతనాభివృద్ధి పొందరాదను ఉత్తరువు అట్లేయుండును. కాని ఏడాది గడిచిపోయినాక, తిరిగి వారికి మేజిస్ట్రేటు అధికారాలు యివ్వవచ్చు, కాని వెంటనే ప్రొతిచోట్లకు బదిలీ చేయరాదు దీనివల్ల ఉద్యోగాలకు పంపబడిన తాలూకా హెడ్‌క్వార్టర్లు ఏడాది గడిచినాక పాతజీతాలు పెద్దఉద్యోగాలకు పోరచ్చు న కాని ప్రాముఖ్యతగలిగిన జిల్లాలకు ఏడాది గడిచినాక వెంటనే మార్చరాదు.

ఇతరులకు సమ్మెకు ప్రోత్సహించిన స్థిరోద్యోగులకు 2 నుండి ప్రమోషన్లు తగ్గించబడినవి. ఏడాది గడిచినచో తిరిగి వారికి ప్రాత ఉద్యోగాలు, ప్రాతజీతాలు యివ్వవచ్చును ఒక్క ప్రమోషనే తగ్గించినట్లు తిరిగి ఉత్తరువులు జారీచేయవచ్చును.

144 సెక్షను నిషేధాజ్ఞ ఉల్లంఘించిన వారి కిదివరకు 6 సం॥ల ప్రమోషన్లు నిలిపివేయబడినవి అట్టివారికి ఒక ఏడాది తగ్గించిన చాలునని యిప్పుడు ఉత్తరువుచేసిరి.

ఇతర ఉద్యోగులు అందరితోపాటు సమ్మెలో చేరినవారిని తిరిగి చేర్చుకొనిరి ఒకవారం ప్రమోషను ఆలస్యం చేసినట్లు, జారీచేసిన ఉత్తరువుకూడ రద్దుచేయబడినవి కాని వారెన్నాళ్లు పని మానిరో అన్నాళ్లు సెలవుదినములలో పనిచేయాలి వారికి కోసివేసిన జీతాలు తిరిగి యిచ్చివేసిరి.

గౌ॥ డా॥ రాజన్ పర్యటనము

ఆహారమంత్రి డా॥ టి యస్. యస్. రాజన్‌గారు మార్చి 15 వతేదీ రాత్రి కలకత్తా మెయిలులో బయల్దేరి 16 వతేదీ కాకినాడలో టవున్‌హాలు లైబ్రరి గవర్నరుతోపాటు సందర్శించెదరు. పా-45 ॥ శ్రీ॥ సత్యలింగంనాయుకుగారు గ్రామాలు అవిష్కరించు 17 వ తేదీ ఉదయం 9 గం కలెక్టరు యితరజిల్లా ఉద్యోగులతో జిల్లాఆహారస్థితిగురించి మధ్యాహ్నం 2 గం కాకినాడ సంఘమునకరిపన్నుమరుపు వెళ్ళెదరు. మరుసటిరోజున అక్కడనుండి అమలాపురంవెళ్లి సాయం 4 గంటలకు రాజమండ్రి చేరెదరు అచ్చట రాజమండ్రి నుండి బయల్దేరి 19 తేదీ ఉదయం మదరాసుచేరుదురు.

ధర్మాదాయములబిల్లు సెలెక్టు కమిటీ

చెన్నపట్నం, మార్చి 10. మదరాసు హిందూమత ధర్మాదాయముల బిల్లును ఆలోచించుటకు మదరాసు శాసనసభ ఏర్పరచిన జాయింటు సెలెక్టుకమిటీ బిల్లునిమయమై కొందరు వ్యక్తులను విచారించుటకు నిశ్చయించియున్నది కమిటీ ఎదుట సాక్ష్యమును వ్రాతపూర్వక మతవ్యక్తులు వారి ప్రతినిధులు తిరుమెయోకాండు మరు (10 ప్రకటన) మదరాసురాష్ట్ర సభా కార్యదర్శికి (పోస్టుపెంటుమార్కి) 1949 ఏప్రిల్ 16 తేదీలోగా అందజేయు లెవ. వాగ్మూలము తీసుకోదలచే వ్యక్తులకు వారలు జాయింటు సెలెక్టుకమిటీసమక్ష ఎప్పుడు హాజరుకావాలనే సంగతి ముందుగా తెలుపబడును.

వి పి మీనాక్షిసుందరంగారు

ఇండియా ప్రభుత్వం పర్యాటకాల మంత్రి రాజకీయ సలహాదారు వి. పి. మీనాక్షిసుందరంగారు 14 వ తేదీన కొచిను మంత్రి మదరాసువచ్చి, ఊరు రాజమండ్రి ఢిల్లీకి పోయెదరు